### రాబోయే ఎన్నికల్లో చేవెళ్ల నుంచి ఎమ్మెల్యేగా పోటీ చేస్తా : మాజీ ఎమ్మెల్యే

**శంకర్‌పల్లి, జూన్ 11 ప్రభాతవార్త:** రాబోయే శాసనసభ ఎన్నికల్లో చేవెళ్ల నియోజకవర్గం నుంచి ఎమ్మెల్యేగా పోటీ చేస్తానని మాజీ ఎమ్మెల్యే కెఎస్ రత్నం తెలిపారు. ఆదివారం రంగారెడ్డి జిల్లా శంకర్ పల్లి మండలంలోని మిర్జాగూడ, ఆ గ్రామ పంచాయతీ అనుబంధ గ్రామమైన ఇంద్రారెడ్డినగర్, జన వాడ గ్రామాలలో పల్లె పల్లెకు రత్నం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తప్పకుండా బిఆర్ఎస్ పార్టీ అధిష్టానం తనకు చేవెళ్ల నుంచి పోటీ చేయడానికి టిక్కెట్ ఇస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. సిఎం కెసిఆర్ రాష్ట్రంలో అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి అన్ని వర్గాల ప్రజలను ఆదుకుంటున్నారని అన్నారు. మంత్రి కెటిఆర్ చొరవ వల్ల రాష్ట్రంలో అనేక పరిశ్రమలు ఏర్పాటు అవుతున్నాయని అన్నారు. తాను ప్రతి విషయంలో న్యాయంగా ఉంటానని తెలిపారు. ఇతర నాయకుల వలె ప్రజలకు ప్రలోభాలు పెట్టే తత్వం తనది కాదని అన్నారు. మాజీ ఎంపిపి బీర్ల నరసింహ, మాజీ సర్పంచ్‌లు శ్రీధర్, సంజీవ, బయన్న, శంర్‌పల్లి మున్సిపల్ కౌన్సిలర్లు బొడ్డ శ్రీనివాస్‌రెడ్డి, సంతోష్ రాథోడ్, శ్రీనాథ్ గౌడ్, యువనాయకులు గుర్రాల భరత్‌రెడ్డి, కార్తీక్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



రంగారెడ్డి | వికారాబాద్ | మేడ్చల్

# వార్త

### కేసీఆర్ నిరంకుశ పాలనను గద్దె దించుదాం : పోరెడ్డి కిషోర్

**షాబాద్, జూన్ 11, ప్రభాతవార్త :** తెలంగాణలో వచ్చేది డబుల్ ఇంజన్ సర్కార్ అని బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి పోరెడ్డి కిషోర్ తెలిపారు. ఆదివారం మండల కేంద్రంలో ఆన్‌మోల్ గార్డెన్‌లో బీజేపీ పార్టీ అసెంబ్లీ స్థాయి మోర్చా సంయుక్త సమ్మేళనం కార్యక్రమానికి సిద్దిపేట జిల్లా ఇంచార్జీ అంజన్ కుమార్‌గౌడ్, రాష్ట్ర కార్యవర్గసభ్యులు కంజర్ల ప్రకాష్, పార్లమెంట్ కన్వీనర్ మల్లారెడ్డి, చేవెళ్ల అసెంబ్లీ కన్వీనర్ ప్రతాప్‌రెడ్డి, పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు జంగారెడ్డి, జిల్లా అధికార ప్రతినిధి శ్రీధర్‌రెడ్డి, బీజేపీ సీనియర్ నాయకులు వర్రీ తులసీరాంవిజయ్‌కుమార్, బీజేవైఎం స్వచ్ఛ భారత్ సెల్ రాష్ట్ర కన్వీనర్ రాము, మండల పార్టీ అధ్యక్షులు కిరణ్‌లతో కలిసి సమ్మేళనంలో పాల్గొన్నారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ.... కేంద్రంలో నరేంద్రమోడీ ప్రభుత్వం ఏర్పడి 9ఏళ్లు అవుతున్న ఒక్క అవినీతి జరగలేదన్నారు. ప్రపంచం మొత్తం భారత్ వైపు చూస్తుందన్నారు. భారత్‌ను చూసి శత్రు దేశాలు గజగజ వణుకుతున్నాయని గుర్తు చేశారు. తెలంగాణలో కేసీఆర్ ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా ప్రజలను మోసం చేస్తున్నాడన్నారు. నాయకులు ప్రభాకర్‌రెడ్డి, రవీందర్, కూతురు మహేందర్, మాణెయ్య, శ్రీశైలం, హరీష్, సురేష్, మహేష్, మల్లిఖార్జున్, సన్నీ, రాకేష్, హరికృష్ణ పాల్గొన్నారు.

# గోల్డ్ స్టోన్ ప్రసాద్‌ను ఘాన్సిమియాగూడ భూముల్లో అడుగుపెట్టనీయం

**రైతులకు న్యాయం జరిగే వరకూ బిఆర్ఎస్ అండగా ఉంటుంది బిఎస్పీ రాష్ట్ర చీఫ్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్**

**శంషాబాద్ జూన్11,ప్రభాతవార్త :** శంషాబాద్ మండలంలో ఘాన్సీ మియా గూడ గ్రామంలోని రైతుల భూములు ఆక్రమించిన గోల్డ్ స్టోన్ ప్రసాద్‌ను ఆ భూముల్లో అడుగుపెట్టనీవ్వమని తెలంగాణ బహుజన సమాజ్ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ హెచ్చరించారు. రైతుల పక్షాన నిల్వాల్సిన ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ గోల్డ్ స్టోన్ ప్రసాద్‌కు అండగా ఉండడం దురదృష్టకరమని ఆయన పేర్కొన్నారు. ఘాన్సి మియా గూడ గ్రామానికి చెందిన రైతులు తమ సమస్యను ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్‌కు తెలపడంతో ఆదివారం ఉదయం ఆయన గ్రామానికి విచ్చేసి ఆక్రమించుకున్న భూములను పరిశీలించారు. దశాబ్దాల కాలం నుండి రైతులు సాగు చేసుకుంటున్న భూముల్లో ఎవరు కబ్జాలో లేరని సుప్రీం కోర్డును తప్పుదోవ పట్టించిన అధికారులపై చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. సుప్రీంకోర్డులో కేసు నడుస్తున్న సమయంలో గోల్డ్ స్టోన్ ప్రసాద్‌కు అనుకూలంగా నివేదికలు పంపిన తహసీల్దార్ ,ఆర్డీవో కలెక్టర్లపై చట్టరీత్య చర్యలు తీసుకోవాలని ప్రవీణ్ కుమార్ డిమాండ్ చేశారు. గతంలో ఆర్పి మీనా కలెక్టర్‌గా ఉన్న సమయంలో రైతులకు పాసు బుక్కులు అందజేశారని అన్నారు. ఈ భూముల్లో రైతులు వ్యవసాయం చేసుకొని కబ్జాలో ఉన్నారా లేక గోల్డ్ స్టోన్ ప్రసాద్ భూమి దున్నుతున్నాడా అని ఆయన ప్రశ్నించారు. బిసి నాయకుడని బిసి మైనార్టీ రైతులందరూ ఓట్లు వేసి గెలిపించిన ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ గోల్డ్ స్టోన్ ప్రసాదించిన 15 ఎకరాల బహుమతికి ఆయనకు అండగా నిలవడం ఎంతవరకు సమంజసం అని ప్రశ్నించారు. ఎమ్మెల్యే వెంటనే రైతుల పక్షాన నిలువని పక్షంలో రాబోయే ఎన్నికల్లో ఆయన ఓటమికి పోరాటం చేస్తామని హెచ్చరించారు. రైతులకు న్యాయం జరిగే వరకూ బిఎస్పి అండగా ఉంటుందని ప్రవీణ్ కుమార్ స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో రాజేంద్రనగర్ నియోజకవర్గం బిఎస్పీ అధ్యక్షుడు రాజమల్ల జయసింహ, భాస్కర్ ,రైతులు ,రవి గౌడ్, లాలయ్య, తదితరులు పాల్గొన్నారు.



ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్‌కు పట్టాలు చూపిస్తున్న రైతులు



మాట్లాడుతున్న రామ్మోహన్‌రెడ్డి, పాల్గొన్న పిఏసిఎస్ చైర్మన్ సతీష్‌రెడ్డి, సురేందర్, శ్రీనివాస్‌రెడ్డి తదితరులు

## బిఆర్ఎస్ ప్రభుత్వాన్ని గద్దె దించడం ఖాయం

**వికారాబాద్ జిల్లా డిసిసి అధ్యక్షుడు,పరిగి మాజీ ఎమ్మెల్యే రామ్మోహన్‌రెడ్డి**

**పూడూరు. జూన్ 11, ప్రభాతవార్త :** తెలంగాణ రాష్ట్రంలో కొనసాగుతున్న మోసపూరిత బిఆర్ఎస్ ప్రభుత్వాన్ని వచ్చే ఎన్నికల్లో గద్దె దించడం ఖాయమని వికారాబాద్ జిల్లా డిసిసి అధ్యక్షుడు, పరిగి మాజీ ఎమ్మెల్యే రామ్మోహన్‌రెడ్డి పేర్కొన్నారు. ఆదివారం పూడూరు మండలం పరిధిలోని ఎన్కెపల్లి, మన్నెగూడ, మీర్జాపూర్, బాకాపూర్, పూడూరు, అంగడి చిట్టంపల్లి, చింతల్‌పల్లి గ్రామాల్లో పార్టీ కార్యకర్తలతో కలిసి పర్యటించి ఈ నెల 18వతేదీన నిర్వహించే రాజీవ్‌గాంధీ యూత్ ఆన్‌లైన్ క్విజ్ కాంపిటేషన్‌పై అవగాన కార్యక్రమాలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూకెసిఆర్ ప్రభుత్వం గతంలో ప్రజలకు ఇచ్చిన హామీలను విస్మరించిందని ఆరోపించారు. రాష్ట్రంలో అధికారం చేపట్టి 9 సంవత్సరాలు పూర్తి అయినా ఇప్పటి వరకు బిఆర్ఎస్ ప్రభుత్వం, నిరుపేదలకు గతంలో ఇస్తామన్న ఇండ్లు, మూడెకరాల భూమి, రైతులకు రుణమాఫీ ఇచ్చిన పాపాన పోలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇప్పటికీ గ్రామాల్లో కాంగ్రెస్ పార్టీ చేసిన అభివృద్దే కనబడుతుందని, తాము అధికారంలోకి వచ్చిన వెంటనే ఏఐసిసి అగ్రనాయకుడు రాహుల్‌గాంధీ ప్రకటించిన వరంగల్ డిక్లరేషన్ ప్రకారం రైతులకు రూ. 2 లక్షల కుణమాఫీతోపాటు భూమిలేని పేదలకు రూ. 12వేల ఆర్థికసాయం ఇస్తామని వివరించారు. రైతు ఆత్మహత్యలకు కారణభూతమైన ధరణి పోర్టల్‌ను రద్దుచేస్తామని, రైతుబంధు పేరుమార్చి ఇందిరమ్మ భరోసాగా నామకరణం చేస్తామని తెలిపారు. పేదలకు పంచిన అసైన్‌మెంట్ భూములను రైతుల అవసరాలకోసం అమ్ముకునే విధంగా నిబంధనలు సవరిస్తామన్నారు. ఇంటిలో ఒక్కరికే వస్తున్న వృద్ధాప్య పించిన్‌ను భార్య, భర్తలు ఇద్దరికి వచ్చే విధంచగా చూస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు, పూడూరు మండల పిఏసిఎస్ చైర్మన్ పట్లోళ్ల సతీష్‌రెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు, ఎన్కెపల్లి ఎంపిటిసి సురేందర్, జిల్లా పార్టీ ప్రధాన కార్యదర్శులు పెంటయ్య, శ్రీనివాస్‌రెడ్డి, మండల పార్టీ నాయకులు పట్లోళ్ల రఘునాథ్‌రెడ్డి, అజీంపటేల్, తిర్మలయ్యగౌడ్, తాజుద్దీన్, ఖలీల్ తదితరులు పాల్గొన్నారు.

## వచ్చే ఎన్నికల్లో బిజెపి విజయం ఖాయం : ఎమ్మెల్యే



సమావేశంలో పాల్గొన్న దుబ్బాక ఎమ్మెల్యే రఘునందన్‌రావును సన్మానిస్తున్న దృశ్యం

**మేడ్చల్, జూన్ 11. ప్రభాతవార్త :** కార్యకర్తల బలం అధికంగా బిజెపి పార్టీ వచ్చే ఎన్నికల్లో విజయం సాధించడం తధ్యమని దబ్బాక ఎమ్మెల్యే రఘు నందన్‌రావు అన్నారు. బీజేపీ మహాజన్ సంపర్క్ అభియాన్‌లో భాగంగా మేడ్చల్ నియోజకవర్గ సంయుక్త మోర్చాల సమ్మేళనం కార్యక్రమాన్ని ఆదివారం మేడ్చల్ పట్టణంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ఆయన మాట్లాడుతూ బిజెపికి రాష్ట్రంలో కార్యకర్తల బలం అదికంగా ఉందని, వచ్చే ఎన్నికల్లో ప్రతి కార్యకర్త ఓ సైనికుడిలా పని చేస్తే గెలుపు మనదేనని అన్నారు. ఎక్కడ చూసిన అనుకూల వాతావ రణం ఉందని, ఈ అవకాశాన్ని అందుపుచ్చుకునే విదంగా పని చేయాల్సిన అవసరం ఉందన్నారు. మేడ్చల్ నియోజకవర్గంలో కూడ ఈ సారి ఎగిరేది బిజెపి జెండా అని ఆయన అన్నారు. కేంద్ర ప్రభుత్వ పథకాలు, పీఎం నరేంద్రమోది 9 సంవత్సరాలు చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలను ప్రజ లకు వివరించాలని కార్యకర్తలకు సూచించారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర నాయకుడు కొంపల్లి మోహన్‌రెడ్డి, మేడ్చల్ రూరల్ జిల్లా అధ్యక్షుడు విక్రంరెడ్డి, నాయకులు తిరుమల్‌రెడ్డి, మోహన్‌రెడ్డి, ప్రభాకర్‌రెడ్డి, అంజనేయులు, ప్రేమ్‌దాస్, కిషన్ రావు, బిక్కు నాయక్, సుదర్శన్‌రెడ్డి, శ్రీనివాస్, మల్లేష్, సాయినాథ్‌రెడ్డి, పవన్‌రెడ్డి, కార్యకర్తలు పాల్గొన్నారు.

## పిఎంఆర్ ట్రస్ట్ ద్వారా నిరంతర వైద్య సేవలు

**క్రీడాకారులను ప్రోత్సహించేందుకే క్రీడాపోటీలు**

**చదువులలో టాపర్‌గా నిలిచిన విద్యార్థులకు ప్రోత్సాహకాలు**

**మాజీ మంత్రి, ఎంఎల్‌సి పట్నం మహేందర్‌రెడ్డి**



మాట్లాడుతున్న ఎంఎల్‌సి మహేందర్‌రెడ్డి

**పెద్దేముల్; జూన్ 11, ప్రభాతవార్త:** పిఎంఆర్ ట్రస్ట్ ద్వారా ఉమ్మడి రంగారెడ్డి జిల్లాలో తాండూరు నుంచి మహేశ్వరం వరకు ప్రతి గ్రామంలో పట్నం రినీష్‌రెడ్డి అధ్వర్యంలో వైద్య శిబిరాలు నిర్వహించి నిరంతరంగా ఉచిత వైద్యసేవలు అందిస్తామని మాజీ మంత్రి, ఎంఎల్‌సి పట్నం మహేందర్‌రెడ్డి అన్నారు. ఆదివారం పెద్దేముల్ మండలం రుద్రారం గ్రామంలోని పి.లక్ష్మారెడ్డి నివాసంలో విలేఖరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మహేందర్‌రెడ్డి మాట్లాడుతూ క్రీడాకారులను ప్రోత్సహించేందుకే ఆయా మండల కేంద్రాలలో క్రీడాపోటీలు నిర్వహిస్తున్నామని అన్నారు. క్రీడాకారులలో దాగియున్న నైపుణ్యం వెలికితీసేందుకు పట్నం క్రికెట్ టోర్నమెంటు ఎంతో దోహద పడుతున్నాయని అన్నారు. క్రీడాకారులలో ఉత్సాహన్ని నింపేందుకే క్రీడలు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. గతంలో కూడా ఉచిత కంటి శిబిరాన్ని నిర్వహించి పేదలకు ఉచితంగా మందులను పంపిణి చేసినట్లు గుర్తుచేశారు. తాండూరు అభివృద్దికి ఎన్నో నిధులు తెచ్చామని, మునుముందు కూడా తాండూరు ప్రాంత అభివృద్దికి తన శక్తివంచన లేకుండా కృషిచేస్తానని అన్నారు. ప్రస్తుతం నిర్వహిస్తున్న క్రికెట్ టోర్నమెంటులో విన్నర్‌కు రూ. 50 వేలు, రన్నర్‌కు రూ. 25 వేలు అందజేస్తామని అన్నారు. అంతేగాకుంగా ఆయా మండలాలలో గెలిచిన విజేతలకు నియోజకవర్గ స్థాయిలో మరోమారు ఫైనల్ నిర్వహించి అందులో గెలిచిన విన్నర్‌కు రూ. 2 లక్షలు, రన్నర్‌కు రూ. 1 లక్షా అందజేస్తామని అన్నారు. కళాశాల, పాఠశాల స్థాయిలో చదువులలో టాపర్‌గా నిలిచిన విద్యార్థులకు ప్రోత్సహక బహుమతులు అందజేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో డిఎల్‌డిఏ చైర్మెన్ పి.నారాయన్‌రెడ్డి, తట్టెపల్లి పీఏసిఎస్ చైర్మెన్ పి.లక్ష్మారెడ్డి, మండల సర్పంచ్‌ల సంఘం మాజీ అధ్యక్షుడు పి.బలవంతురెడ్డి, మాజీ సర్పంచ్ ఇందూరు ప్రకాష్, సీనియర్ నాయకులు రుద్రారం అంజిల్‌రెడ్డి, తట్టెపల్లి నారాయన్‌గౌడ్, కుమ్మరి విఠల్, యువనాయకులు రుద్రారం మహిపాల్‌రెడ్డి, హర్షవర్ధన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

### ప్రశాంతంగా జరిగిన గ్రూప్ వన్ పరీక్ష

**మొయినాబాద్, జూన్ 11 ప్రభాతవార్త:** మొయినాబాద్ మండల కేంద్రంలో ఆదివారం ఏడు పరీక్షా కేంద్రాల్లో నిర్వహించిన టిఎస్‌పిఎస్‌సి గ్రూప్ వన్ పరీక్ష ప్రశాంతంగా జరిగింది. చేవెళ్ల ఆర్డీవో వేణుమాధవరావు, చేవెళ్ల ఏసిపిలు పరీక్షా కేంద్రాలను సందర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పరీక్ష ప్రశాంతంగా నిర్వహించేందుకు కట్టుదిట్టమైన భద్రత ఏర్పాట్లు చేశామని తెలిపారు. పరీక్షా కేంద్రాలకు సమీపంలోని ఇంటర్నెట్, జిరాక్స్ సెంటర్లను ఇబ్బంది పెట్టించి చుట్టుపక్కల ఎలాంటి కదలికలు జరుగకుండా చర్యలు తీసుకున్నట్లు తెలిపారు. మొయినాబాద్ మండల కేంద్రంలోని పరీక్షా కేంద్రాల్లో మొత్తం 57 శాతం మంది అంటే 3552 మంది పరీక్ష రాసేందుకు అభ్యర్థులు హాజరయ్యారని తెలిపారు.



బ్రిలియంట్ వద్ద పరీక్ష కేంద్రాన్ని పరిశీలించి బయటకు వస్తున్న కలెక్టర్ హరీష్

## గ్రూప్-1 పరీక్షా కేంద్రాలను పరిశీలించిన కలెక్టర్ హరీష్

**రంగారెడ్డి జిల్లా ప్రతినిధి, హైదరాబాద్, జూన్ 11, (ప్రభాతవార్త) :** తెలంగాణ స్టేట్ పబ్లిక్ సర్వీస్ కమీషన్ ద్వార ఆదివారం జరిగిన గ్రూప్ 1 ప్రిలిమ్స్ అబ్దుల్లాపూర్ మెట్‌లోని బ్రిలియంట్ ఇంజనీరింగ్ కాలేజీలో పల్లవి ఇంజనీరింగ్‌కాలేజీలో వనస్థలిపురం ఎస్‌కేడీ నగర్‌లోని దిలుసుఖ్‌నగర్ హై స్కూల్‌లో ఏర్పాటు చేసిన పరీక్షా కేంద్రాలను కలెక్టర్ హరీష్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. జిల్లాలో ఏర్పాటు చేసిన పరీక్షా కేంద్రాలను సందర్శించి గ్రూప్ 1 ప్రిలిమ్స్ పరీక్ష నిర్వాహణ తీరును నిశితంగా పరిశీలించారు. అభ్యర్థుల హాజరు, సిబ్బంది హాజరు గురించి ఆరా తీశారు. నిబంధనలకు అనుగుణంగానే నిర్ణిత సమయంలో ప్రశ్న పత్రాలను తెరిచారా? లేదా? అన్నదీ సీసీ కెమెరా పుటేజీలో పరిశీలన ద్వారా నిర్ధారణ చేసుకున్నారు. పరీక్షా కేంద్రాల్లో తాగునీటి వసతి అందుబాటులో ఉందా లేదా అని గమనించారు. ఎగ్జామ్ హాల్లోకి సెల్ ఫోన్లు, స్మార్ట్ వాచ్, ఇతర ఎలక్ట్రానిక్ ఉపకరణాలకు అనుమతి లేనందున అభ్యర్థులను మెటల్ డిటెక్టర్లలతో క్షుణ్ణంగా తనిఖీ చేసి లోనికి అనుమతించారు. ఆయా కేంద్రాల్లో బయోమెట్రిక్ ద్వారా జరిపిన వేదిముద్రల సేకరణ ప్రక్రియ గురించి కలెక్టర్ ఆరా తీశారు. పరీక్షా కేంద్రాల్లోని గదులను సందర్శిస్తూ, అభ్యర్థులకు అందుబాటులో ఉంచిన సదుపాయాలను గమనించి ముఖ్య పర్యావేక్షకులకు పలు సూచనలు చేశారు. జిల్లాలో 59.15 శాతం మంది అభ్యర్థులు పరీక్షకు హాజరయ్యారని కలెక్టర్ తెలిపారు. జిల్లాలో 131 పరీక్ష కేంద్రాలు ఏర్పాటు చేశామన్నారు. మొత్తం 55032 మంది అభ్యర్థులకు గాను 32553మంది పరీక్ష రాయగా, 22479 మంది గైర్హాజరయ్యారని వివరించారు. కలెక్టర్ వెంట పరీక్షా కేంద్రాల చీఫ్ సూపరింటెండెంట్ లైజరింగ్ అధికారులు తదితరులు ఉన్నారు.

## శంషాబాద్‌లో సాఫ్ట్‌వేర్ ఉద్యోగిని ఆత్మహత్య

**శంషాబాద్ జూన్11,ప్రభాతవార్త :** మహారాష్ట్ర సోలాపూర్‌కు చెందిన గాజుల సౌందర్య మూడేళ్లుగా కొండాపూర్‌లోని ఐబిఎంలో ఉద్యోగం చేస్తూ భర్తతో నివసిస్తున్నారు. ఈనెల 8న సాయంత్రం భర్త అభినవ్‌తో పాటు మామకు ఫోన్ చేసి నేను దూరంగా వెళ్లపోతున్నానని చెప్పి సౌందర్య ఫోన్ కట్ చేసింది. కాసేపటి తర్వాత మళ్లీ ఫోన్ చేసి శంషాబాద్‌లో నిర్మాణంలో ఉన్న బిల్డింగ్‌పై నుంచి దూకుతున్నట్లు భర్తకి చెప్పింది. వెంటనే భర్త డయల్ 100కి కాల్ చేసి శంషాబాద్ పోలీసులకు సమాచారం అందించారు. సంఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు అప్పటికే బిల్డింగ్‌పై నుంచి దూకి రక్తపు మడుగులో పడి ఉన్న సౌందర్యను హాస్పిటల్‌కి తరలించారు. మూడు రోజులుగా చికిత్స పొందుతూ శనివారం మృతి చెందింది. పోస్టుమార్టం అనంతరం సౌందర్య మృతదేహాన్ని కుటుంబ సభ్యులకు అప్పగించారు. పోలీలసులు తెలిపిన వివరాల ప్రకారం.. శంషాబాద్‌లోని అర్కాన్ హాస్పిటల్ సమీపంలో నిర్మాణంలో ఉన్న 5 అంతస్తుల బిల్డింగ్‌పై నుండి దూకి ఆత్మహత్యకు పాల్పడిన సౌందర్య తాను ఊహించుకున్నట్లుగా జీవితం ఉండడం లేదని తరుచూ ఫ్రెండ్స్‌తో చెప్పు ఉండేదని ఇటీవలే భర్త ఉద్యోగం కోల్పోవడంతో ఇంటి వద్దే ఉంటున్నారు. అనుకున్న విధంగా భర్త దొరకకపోవడం ఊహించుకున్న లైఫ్ లేకపోవడంతో వల్లే మనస్తాపంతో ఆత్మహ్యత చేసుకొని ఉంటుందని పోలీసులు అనుమానిస్తున్నారు. శంషాబాద్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.





కార్యక్రమంలో మాట్లాడుతున్న పాలమూరు ఐక్యవేదిక ఉమ్మడి జిల్లా కన్వీనర్ రాఘవాచారి

## పాలమూరు జిల్లాను భ్రష్టు పట్టించింది కేసీఆరే...

**- పాలమూరు ఐక్యవేదిక ఉమ్మడి జిల్లా కన్వీనర్ రాఘవాచారి**

**- ముఖ్యమంత్రి కేసీఆర్‌పై సంచనల ఆరోపణలు చేసిన ప్రజాసంఘాలు, ప్రతిపక్షాలు**

**- లక్ష్మీదేవిపల్లి రిజర్వాయర్ నిర్మాణం కోసం చేపట్టిన రిలే నిరాహార దీక్షలు ముగింపు**

**షాద్‌నగర్, జూన్ 11, (ప్రభాతవార్త) :** ముఖ్యమంత్రి కేసీఆర్ పరిపాలన సౌలభ్యం పేరిట పాలమూరు జిల్లాను విభజించి భ్రష్టు పట్టించారని పాలమూరు ఐక్యవేదిక ఉమ్మడి జిల్లా కన్వీనర్ రాఘవాచారి ప్రభుత్వ తీరుపై, ముఖ్యమంత్రి కేసీఆర్‌పై తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. లక్ష్మీదేవిపల్లి రిజర్వాయర్ నిర్మాణం చేపట్టాలని గత 10 రోజులుగా షాద్‌నగర్ పట్టణంలోని ఎంపీడీఓ కార్యాలయం ముందు పాలమూరు ఐక్య వేదిక ఆధ్వర్యంలో చేపట్టిన దీక్షలు ఆదివారం ముగింపు సమావేశం నిర్వహించారు. చివరి రోజు దీక్షలో వైఎస్సార్ టీపీ పార్టీ కోఆర్డినేటర్ ఎం.డి.ఇబ్రహీం, కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంఛార్జీ వీర్లపల్లి శంకర్, బీఎస్పీ నియోజకవర్గ కన్వీనర్‌దొడ్డి శ్రీనివాస్, నవతెలంగాణ చైతన్య సమితి అధ్యక్షుడు తుప్పుడు నరసయ్య, ప్రజాసంఘాల నాయకులు అర్జునప్ప, తిరుమలయ్య, టీజీ శ్రీనివాస్, రవీందర్, సీపీఎం నాయకులు తదితరులు కూర్చున్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన ముగింపు కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాలమూరు ఐక్యవేదిక ఉమ్మడి జిల్లా కన్వీనర్ రాఘవాచారి హాజరయ్యారు. అనంతర కార్యక్రమాన్ని ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ... పాలమూరు జిల్లాను ముక్కలుగా చేసి షాద్‌నగర్ నియోజకవర్గానికి తీవ్ర అన్యాయం చేసింది ముమ్మాటికి ముఖ్యమంత్రి కేసీఆరే అని,, ఈ పాపం ఊరికే పోదని భవిష్యత్తులో తగిన ప్రతిఫలం అనుభవించక తప్పదని ఆయన అన్నారు. పాలమూరు జిల్లాను విభవించు పాలించు అన్న చందంగా తయారు చేసి ఇక్కడి ప్రజలను నిలువునా ముంచాలని చూస్తున్నారని ఆయన మండిపడ్డారు. జిల్లాను ఎన్ని ముక్కలు చేసిన తాము మాత్రం 14 జిల్లాల ఉమ్మడి పాలమూరు జిల్లాగానే కలిసి మెలిసి ఉంటామని ఆయన అన్నారు. ఉమ్మడి జిల్లా నుంచి షాద్‌నగర్ జిల్లాను వేరు చేయడంలో ముఖ్యమంత్రి కేసీఆర్ అంతర్యం ఉందని ఆయన ఆరోపించారు. వ్యూహాత్మకంగానే నియోజకవర్గాన్ని రంగారెడ్డి జిల్లాలో కలిపారని అందుకే లక్ష్మీదేవిపల్లి రిజర్వాయర్ నిర్మాణాన్ని చేపట్టడం లేదని ఆయన సంచనల ఆరోపణలు చేశారు. చిన్న జీయర్ స్వామి, జూపల్లి రామేశ్వరరావులకు లబ్ధి చేకూర్చేందుకే కొంగరకలాన్‌ను కలెక్టరేట్‌గా ఏర్పాటు చేశారని అన్నారు. కేసీఆర్ పాలనలో ఉన్నవాళ్లకే సకల సౌకర్యాలు కల్పిస్తు న్నారు. లేని వారు ఇంకా బీదవాళ్లలా మిగిలిపోతున్నారని ఆయన మండిపడ్డారు. అదేవిధంగా ధరణి పోస్టర్ విషయంలో ముఖ్యమంత్రి తన మాటల గారడితో ప్రజలను బోల్తా కొట్టిస్తున్నాడని, తనకు 15 నిమిషాలు మాట్లాడే సమయం ఇస్తే ధరణి గురించి పూర్తిగా వివరించి చూపిస్తానని ఆయన సవాల్ విసిరారు. తెలంగాణ రాష్ట్రం అవతరించి 9 సంవత్సరాలు మాత్రమే అయ్యిందని, కానీ అధికార బీఆర్ఎస్ పార్టీ మాత్రం 10 సంవత్సరాల దశాబ్ది ఉత్సవాలు చేస్తుందని ఆయన విమర్శించారు.

# తెలంగాణ రాష్ట్రం పోరాటాల గడ్డ

**మేడ్చల్ అదనపు కలెక్టర్ నర్సింహ్మారెడ్డి ఘనంగా తెలంగాణ సాహిత్య దినోత్సవ వేడుకలు**



తెలంగాణ సాహిత్యదినోత్సవంను జ్యోతిప్రజ్వలన చేసి ప్రారంభించిన జిల్లా అదనపు కలెక్టర్ నర్సింహ్మారెడ్డి, పాల్గొన్న డిఆర్‌ఓ, డిఇఓ, డివైఎస్‌ఓ జిల్లా అధికారులు, ప్రజాప్రతినిధులు

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి, జూన్ 11, ప్రభాతవార్త :** తెలంగాణ రాష్ట్రం పోరాటాల గడ్డ అని, కవులు, కవయిత్రులు, సాహితీవేత్తలు, కళాకారులు తమ పాటలు, సాహిత్యం, పద్యం, కవితలను వినిపించిన వారంత మొదట తెలంగాణ వాదులేనని మేడ్చల్ జిల్లా అదనపు కలెక్టర్ ఏనుగు నర్సింహ్మారెడ్డి పేర్కొన్నారు. సాహితీరంగంలో వారు తమదైన ముద్ర వేసి మొదట కావ్యం, మొదటి కవి, అందరు కూడ తెలంగాణ వాదులు కావటం, అందులో బూర్గుల రామకృష్ణారావు, పివి. నర్సింహ్మారావు, ప్రస్తుత సిఎం కెసిఆర్ స్వతాహగ కవులుగ రాణించటం విశేషమని అన్నారు. తెలంగాణ సాహిత్య దినోత్సవ వేడుకలు మేడ్చల్ జిల్లా కలెక్టరేట్‌లో అంగరంగ వైభవంగ జరిగాయి. తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాలలో భాగంగ తెలంగాణ సాహిత్య దినోత్సవాన్ని కవులు, కవయిత్రులు, సాహితీవేత్తలు, కళాకారులు పలువురు పాల్గొని ఘనంగ జరుపుకున్నారు. ఆదివారం మేడ్చల్ జిల్లా కలెక్టరేట్‌లో రాష్ట్ర ప్రభుత్వ సూచ నల మేరకు తెలంగాణ సాహిత్య దినోత్సవాన్ని, కవిసమ్మేళనాన్ని ఘనంగ నిర్వ హించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ నర్సింహ్మారెడ్డి పాల్గొని జ్యోతిప్రజ్వలన చేసి సాహిత్య దినోత్సవ వేడుకలను ప్రారంభించారు. చెరబండరాజు చిత్రపటానికి అదనపు కలెక్టర్ నర్సింహ్మారెడ్డి, డిఆర్‌ఓ లింగ్యానాయక్‌లు పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించారు. కవులు, కవయిత్రులు, సాహితీవేత్తలు ఉత్సాహంతో పాల్గొని వారు రాసిన పాటలను, కవితలను చదివి వినిపించారు. కవులు పాడిన పాటలు, సాహిత్య కవితలను చదివి వినిపించటంతో అందరిని ఆకట్టుకున్నాయి. ఈ సందర్భంగ మేడ్చల్ జిల్లా అదనపు కలెక్టర్ నర్సింహ్మారెడ్డి మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల్లో బాగంగ సాహిత్య దినోత్సవాన్ని నిర్వహించుకోవటం జరిగిందన్నారు. దీనిలో కవులు, కవయిత్రులు. సాహితీవేత్తలు ఉత్సాహంగ పాల్గొనటం అభినందనీయమన్నారు. వారికి గుర్తింపును ఇస్తూ సాహిత్య దినోత్సవాన్ని అధికారికంగ జరపటంతో సాహిత్యరంగానికి ప్రాధాన్యత ఇచ్చినట్లు తెలిపారు. కవులు, సాహితీవేత్తలు తమ పద్య, రచన వచన కవిత్వాలతో తెలంగాణ ఔనత్యాన్ని ఆవిష్కరింపజేశారని అన్నారు. తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర ఏర్పాటులో కవులు, కళాకారుల భాగస్వామ్యం ఎంతో ఉంద న్నారు. ప్రభుత్వం వారికి ఎల్లపుడు ప్రాధాన్యత ఇస్తూ వస్తుందని గౌరవిస్తుందన్నారు. ఈ సాహిత్య దినోత్సవం, కవిసమ్మేళనంలో పాల్గొన్న సుమారు 77మంది కవులు, కవయిత్రులు, సాహితీవే త్తలు, కళాకారులు అందరిని కూడ సన్మానించి మెమోంటోలను జిల్లా అదనపు కలెక్టర్ నర్సింహ్మారెడ్డి అందజేశారు. డిఆర్‌ఓ లింగ్యానాయక్, జిల్లా యువజన క్రీడల అధికారి బలరామరావు, జడ్పీసిఇఓ దేవసహాయం, డిఇఓ విజయకుమారి, కలెక్టరేట్ ఎఓ వెంకటేశ్వర్లు, శామీర్‌పేట ఎంపిపి డి.ఎల్లుబాయిబాబు, జడ్పీటిసి ఎం.అనితలాలయ్య, మేడ్చల్ జడ్పీటిసి శైలజరెడ్డి, గుండ్లపోచంపల్లి మున్సిపల్ చైర్‌పర్సన్ లక్ష్మిరెడ్డి, ఘట్‌కేసర్ మున్సిపల్ చైర్‌పర్సన్ పావని, పలువురు కవులు, ప్రజాప్రతినిధులు, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## సంపూర్ణ విద్యను అందిస్తే మనిషి మహానుభావుడిగా మారుతారు: మంత్రి

హైదరాబాద్, జూన్ 11 ప్రభాతవార్త: కాచిగూడ డివిజన్‌లోని సుందర్‌నగర్‌లోని భవసార్ భవన్‌లో భవసార్ క్షత్రియ గ్రాడ్యుయేట్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆదివారం జరిగిన ప్రత్యేక కార్యక్రమంలో రాష్ట్ర పశుసంవర్ధక శాఖ మంత్రి తలసాని శ్రీనివాస్‌యాదవ్, అంబర్‌పేట ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్‌తో కలిసి విద్యార్థులకు నోట్ పుస్తకాలు, విద్యా సామాగ్రిని పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి తలసాని మాట్లాడుతూ భవసార్ క్షత్రియ గ్రాడ్యుయేట్స్ అసోసియేషన్ పాలక మండలిని అభినందించారు. అసోసియేషన్ చేపట్టిన ఈ విద్యా సహాయ కార్యక్రమం ఎంతో గోప్పదని, సంపూర్ణమైన విద్యను అందిస్తే చాలు మనిషి మహానుభావుడిగా మారుతారన్నారు. సిఎం కెసిఆర్ నాయకత్వంలో తమ ప్రభుత్వం ఉన్నత లక్ష్యాలతో పనిచేసే సంస్థలకు, సంఘాలకు అండగా నిలుస్తున్నదని చెప్పారు. భవసార్ సంఘానికి కూడా మేలు చేసే కార్యక్రమాన్ని తప్పకుండా చేస్తామని మంత్రి తెలిపారు. ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్ మాట్లాడుతూ భవసార్ క్షత్రియ గ్రాడ్యుయేట్స్ అసోసియేషన్ 47 సంవత్సరాలుగా సేవా కార్యక్రమాలను నిర్వహించడం ఎంతో అభినందనీయమన్నారు. 8, 9, 10 తరగతుల విద్యార్థులకు అండగా నిలుస్తూ వారికి నోట్ బుక్స్, విద్యా సామాగ్రి అందించడం వారి భవిష్యత్తుకు మంచి పునాది వేయడమేనన్నారు. అలాగే ఉత్తమ ఫలితాలను సాధించిన విద్యార్థులకు స్కాలర్‌షిప్‌లు అందించడం మంచి కార్యక్రమం అని చెప్పారు. ఇలాంటి సేవా కార్యక్రమాలు చేసినప్పుడే మనసుకు ప్రశాంతత లభిస్తుందని, ఈ సంఘానికి ఎప్పుడు సహాయం కావాలన్న తాను ముందుకు వస్తానని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సంఘం అధ్యక్షుడు అమర్‌నాథ్, కార్యదర్శి అశ్వినికుమార్, ఇతర పాలక మండలి నాయకులు, సభ్యులు, విద్యార్థులు, వారి తల్లిదండ్రులు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



సమావేశంలో ప్రసంగిస్తున్న మంత్రి తలసాని శ్రీనివాస్‌యాదవ్. చిత్రంలో కాలేరు వెంకటేష్ తదితరులు ఉన్నారు

## బౌద్ధ సంస్కృతి, సామాజిక, విద్యా పరిశోధన సొసైటీ రాష్ట్ర కార్యవర్గ సమావేశం

చిక్కడపల్లి, జూన్ 11 ప్రభాతవార్త: బౌద్ధ సంస్కృతి, సామాజిక, విద్యా పరిశోధన సొసైటీ రాష్ట్ర కార్యవర్గ సమావేశం ఆదివారం బాగ్‌లింగంపల్లి సుందరయ్య విజ్ఞానకేంద్రంలో జరిగింది. ఈ సందర్భంగా సొసైటీ నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. అంతకుముందు ముఖ్యఅతిథిగా హాజరైన విశ్రాంత ఐఎఫ్ఎస్ అధికారి ఎస్ఎన్.జాదవ్ హాజరై బుద్ధుడు, డాక్టర్ బిఆర్.అంబేద్కర్ చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించి జ్యోతిని వెలిగించి కార్యక్రమాన్ని ప్రారంభించి ప్రసంగించారు. సొసైటీ నూతన అధ్యక్షుడిగా డాక్టర్ ఏఎల్.కందారే, ప్రధాన కార్యదర్శిగా ఎంజి.మోరే, ఉపాధ్యక్షులుగా డాక్టర్ డిఎం.బహదూరే, ఎంకె.హవారే, కోశాధికారిగా ఆర్‌సి.నిత్నావరే, సంయుక్త కార్యదర్శులుగా సోన్బాసాల్వే, ఎస్ఎల్.ఇంగ్లే తదితరులు నూతనంగా ఎన్నికైన వారిలో ఉన్నారు. ముందుగా బుద్ధుడి ప్రార్థనతో కార్యక్రమాన్ని ప్రారంభించారు. కార్యక్రమంలో డాక్టర్ విజయకుమార్ గవాయికర్, సీమా బహుదూరే, మాధురి తక్సాందే, జ్యో గావై, అనితా దాంతే తదితరులు కూడా పాల్గొన్నారు.



కార్యక్రమంలో పాల్గొన్న విశ్రాంత ఐఎఫ్ఎస్ అధికారి ఎస్ఎన.జాదవ్, బహుదూరే తదితరులు



5వ వార్డు గాంధీ నగర్‌లో బస్తీ నిద్రలో ప్రసంగిస్తున్న మన్నెక్రిషాంక్ తదితరులు

## కంటోన్మెంట్ బోర్డు అభివృద్ధికి కృషి చేస్తా : మన్నె క్రిషాంక్

కంటోన్మెంట్, జూన్ 11 ప్రభాతవార్త: కేంద్ర ప్రభుత్వ ఆధీనంలో ఉన్న కంటోన్మెంట్ బోర్డు పరిధిలోని పలు బస్తీల అభివృద్ధికి తనవంతు కృషి చేస్తామని మినరల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్ మన్నెక్రిషాంక్ తెలిపారు. కంటోన్మెంట్ 5వ వార్డులోని ఏఓసి సెంటర్ గాంధీ నగర్‌లో శనివారం రాత్రి ఏర్పాటు చేసిన 12వ బస్తీ నిద్ర కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. బస్తీలో స్థానికులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను అడిగి తెలుసుకున్నారు. రోడ్లు, డ్రైనేజీ, మంచినీరు వంటి మౌళిక సదుపాయాలు మెరుగుపర్చేందుకు తనవంతు కృషి చేస్తామన్నారు. బస్తీలోని నల్లపోచమ్మ ఆలయం గోపురం ఏర్పాటుకు తన సొంత నిధులతో నిర్మించేందుకు సహాయ సహకారాలు అందిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బస్తీ పెద్దలు గంట రాజు, యాదగిరి, మల్లప్ప, బీమప్ప, గడ్డం రాజు, మోనీ, రఘు, సాయి తదితరులు పాల్గొన్నారు.

## సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పులను కేంద్రం తుంగలో తొక్కుతున్నది

**ఆమ్ ఆద్మీ పార్టీ రాష్ట్ర కన్వీనర్ సుధాకర్**





అంబేద్కర్ విగ్రహం ఎదుట జరిగిన ప్రదర్శనలో మాట్లాడుతున్న డాక్టర్ దిడ్డి సుధాకర్

సైఫాబాద్, జూన్ 11 ప్రభాతవార్త: ప్రజాస్వామ్యబద్ధంగా ఎన్నికైన ప్రభుత్వానికి రాజ్యాంగం కల్పించిన అధికారాలను గుంజుకునేందుకు వినాశకరమైన ఆర్డినెన్స్‌లు తీసుకువచ్చి దేశ సమాఖ్య నిర్మాణానికి కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం తూట్లు పొడుస్తున్నదని ఆమ్ ఆదీ పార్టీ తెలంగాణ రాష్ట్ర కన్వీనర్ డాక్టర్ దిడ్డి సుధాకర్ ఆరోపించారు. ఆర్టికల్ 239 ఎఎ (3) (ఎ) పబ్లిక్ ఆర్డర్, పోలీస్, భూమి మినహా, ఢిల్లీ శాసన సభకు రాష్ట్రం ఉమ్మడి జాబితాలోని విషయాలపై చట్టాలు చేసే అధికారం ఉంటుందని చెప్పారు. దేశ రాజధానిలో సివిల్ సర్వేంట్లపై అధికారాన్ని ఢిల్లీ ప్రభుత్వానికి అప్పగిస్తూ మే 11న సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును తుంగలోతొక్కి రాజ్యాంగ విరుద్ధమైన ఆర్డినెన్స్‌లను తీసుకువచ్చి ప్రధాని మోదీ ప్రభుత్వం కఠోరమైన అధికార దుర్వినియోగానికి పాల్పడుతున్నదని ఆయన నిశితంగా విమర్శించారు. ఢీల్లీలోని ఆప్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా తెచ్చిన ఆర్డినెన్స్‌ను కేంద్రం వెనక్కి తీసుకుని సుప్రీంకోర్టు తీర్పు అమలు చేయాలని డిమాండ్ చేస్తూ ఆదివారం ట్యాంక్‌బండ్ వద్దగల డా.బి.ఆర్.అంబేద్కర్ విగ్రహం ఎదుట ఆనేక మంది ఆప్ కార్యకర్తలు ప్రదర్శన చేపట్టారు. ఈ సందర్భంగా సుధాకర్ మాట్లాడుతూ కేంద్రంలోని బిజెపి ప్రభుత్వ నిరంకుశత్వానికి, అరాచకవాదానికి అడ్డు అదుపు లేకుండా పోతున్నదని, ప్రజల ప్రజాస్వామిక హక్కులను అణిచివేస్తున్నదని ఆరోపించారు. లేని పక్షంలో దేశ వ్యాప్తంగా ఆమ్ ఆద్మీ పార్టీ ఆందోళనలు చేపడతుందని సుధాకర్ హెచ్చరించారు.

## ఉచిత మెగా వైద్యశిబిరం ఏర్పాటు

బేగంపేట జూన్ 11,ప్రభాతవార్త : పేదలకు సేవ చేయడంలో తనది విభిన్నమైన పంథా అని మరోసారి నిరూపించుకున్నారు శ్రీగణేష్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు బీఆర్ఎస్ సీనియర్ నాయకులు శ్రీగణేష్.కంటోన్మెంట్ నియోజకవర్గం పరిధిలోని మూడవ వార్డు సిఖ్ విలేజ్ శ్రీనగర్,గాంధీనగర్ బస్తీలో ఆదివారం శ్రీగణేష్ ఆధ్వర్యంలో మెగా వైద్యశిభిరాన్ని నిర్వహించారు.ఈ వైద్య శిభిరంలో బీపీ, జీఆర్‌బీఎస్,ఈసీజీ,చెవి, కంటి,పంటి పరిక్షలు నిర్వహించారు.వీటితో పాటు ఉచిత కంటి ఆపరేషన్లు అవసరమైన వారిని ఎంపిక చేసారు.ఈ మెగా వైద్యశిభిరానికి ప్రజల నుంచి భారీ స్పందన లభించింది.ఈ సందర్భంగా బీఆర్ఎస్ నాయకులు శ్రీగణేష్ మాట్లాడుతూ తాను నిరంతరం ప్రజల లో ఉంటూ వారికి అవసరమైన పనులలో తన వంతు సహకారం అందిస్తున్నానన్నారు.కంటోన్మెంట్ నియోజకవర్గం పరిధిలో అనేక బస్తీలు ఉన్నాయని,వాటిలో అధిక శాతం పేదలు నివసిస్తుంటారని,వారిలో కొందరు ఆసుపత్రికి వెళ్లలేక పోతుండటం తన దృష్టికి వచ్చిందని వారి ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని ఆదివారం మెగా వైధ్య శిభిరాన్ని ఏర్పాటు చేయడం జరిగిందన్నారు.శ్రీగణేష్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో అనుభవజ్ఞులైన వైద్యులతో ఉచిత వైద్య శిభిరాలు ఏర్పాటు చేసి సాధారణ వైద్య పరిక్షలతో పాటు వివిధ రకాలైన పరిక్షలు నిర్వహించడం జరిగిందన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ బోర్డు సభ్యులు బి.ప్రభాకర్, శంకర్,రాజు,పరుశురామ్,కైరా అనిల్,మల్లేషం తదితరులు పాల్గొన్నారు.





వైద్యశిభిరానికి హాజరైన వారికి మందులు అందిస్తున్న బీఆర్ఎస్ నాయకులు శ్రీగణేష్

## ప్రతిభలో పోటీపడి ఒకే వేదికపై అవార్డులు సాధించిన తల్లీకూతుర్లు





ఇండియన్‌ప్రైడ్ అవార్డు గ్రహీతలతో శ్రీనివాసులు, గోదావరి తదితర అతిథులు

నాంపల్లి, జూన్ 11 ప్రభాతవార్త : ప్రతిభ ఎవ్వరి స్వంతం కాదని, దానికి వయస్సు, కుల మత ప్రాంతీయ భాషా బేధాలు లేవన్న విషయాన్ని నిరూపించిన తల్లీకూతుర్లు ఒకే వేదికపై తమ ప్రతిభకు గుర్తింపుగా అవార్డులు పొందడం చెప్పుకోదగ్గ విషయం, ఆదర్శం, స్ఫూర్తిదాయకంగా నిలిచింది. ఇందుకు బొగ్గులకుంట, తెలంగాణ సారస్వత పరిషత్తులోని డా. దేవులపల్లి రామానుజరావు కళామందిరం వేదిక కాగా మయూరి ఆర్ట్స్ సంస్థ కేంద్రబిందువైంది. హైదరాబాద్ రిజర్వ్ బ్యాంక్ మేనేజర్, ప్రముఖ సంఘ సేవకురాలు పొలిమేర జయలక్ష్మికి ఆమె కరోనా కష్టకాలంలో లెక్కకుమిక్కిలిగా ప్రజలకు తనవంతు సహాయసహకారాలు విశేషంగా అందించినందుకు గుర్తింపుగా; ఆమె కుమార్తె పొలిమేర పరిణిత అంతర్జాతీయస్థాయిలో కూచిపూడి, జానపద నృత్యకళాకారిణిగా పేరుప్రఖ్యాతులు పొందినందుకు గుర్తింపుగా ప్రముఖ సినీనటుడు, మా అసోసియేషన్ సభ్యుడు పసునూరి శ్రీనివాసులు, బిజెపి రాష్ట్ర మహిళామోర్చా ప్రధాన కార్యదర్శి, ఎస్సార్ ట్రస్ట్ కార్యదర్శి గోదావరి అంజిరెడ్డి తదితర అతిథులు చేతులమీదుగా ఘనసత్కారం పొంది ఇండియన్ ప్రైడ్ హానరబుల్ అవార్డులను కైవసం చేసుకొని వివిధ రంగాల్లో పోటీపడి విశేష సేవలందించి ఒకే వేదికపై అవార్డులు సాధించిన తల్లీకూతుర్లుగా కూడా గుర్తింపు పొందడం మరో గొప్ప విశేషంగా నిలిచింది. ఇకముందు కూడా వీరు సమాజానికి, కళా వృత్తిరంగాలకు తమవంతు సహేతుక సేవలందించాలని అభినందనలు, శుభాశీస్సులు అందజేశారు.

## పాతబస్తీలో పకడ్బందీగా గ్రూపు -1 ప్రిలిమినరీ పరీక్ష



పాతబస్తీ షంషేర్‌గంజ్‌లోని జ్ఞాన్ డిగ్రీ కళాశాల పరీక్షా కేంద్రం వద్ద గట్టి పోలీస్ బందోబస్తు

చార్మినార్, జూన్ 11 ప్రభాతవార్త : హైదరాబాద్ పాతబస్తీలో ఆదివారం పకడ్బందీగా గ్రూపు-1 ప్రిలిమినరీ పరీక్షా జరిగింది. జంట నగరాలతో పాటు పలు ప్రాంతాలకు చెందిన అభ్యర్థులు గ్రూపు-1 ప్రిలిమినరీ పరీక్షకు హాజరయ్యారు. పాతనగరంలోని శంషేర్‌గంజ్‌లో ఉన్న జ్ఞాన్ డిగ్రీ కళాశాల, ఫలక్‌నుమా ఇంజన్‌బౌలిలోని ప్రొగ్రాస్ స్కూల్‌లో రెండు పరీక్షా కేంద్రాలు, శాలిబండ హయత్ కళాశాల,గౌతమి జూనియర్ కాలేజి, జహనుమాలోని ప్రెసిడెన్సీ కళాశాల,చందూలాల్ బారాదరిలోని ప్రొగ్రెస్ స్కూల్,ప్రభుత్వ సిటీ కళాశాలలో పకడ్బందీగా గ్రూపు-1 ప్రిలిమినరీ పరీక్ష జరిగింది.పాతబస్తీలోని చార్మినార్ డివిజన్‌లో మూడు పరీక్షా కేంద్రాలు,ఫలక్‌నుమా డివిజన్ పరిధిలో నాలుగు పరీక్షా కేంద్రాలు,ఛత్రినాక డివిజన్‌లో ఒక పరీక్షా కేంద్రాన్ని గ్రూపు -1 ప్రిలిమినరీ పరీక్ష కోసం ఏర్పాట్లు చేశారు.అన్ని పరీక్షా కేంద్రాలు వద్ద పటిష్టమైన భద్రతా ఏర్పాట్లను చేశారు.కాగా తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తరావ్వత మొదటి సారిగా నిర్వహించిన గ్రూపు -1 పరీక్ష పేపరు లీకేజి కావటంతో తెలంగాణ స్టేట్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ ఆదివారం గ్రూపు-1 ప్రిలిమినరీ పరీక్షను నిర్వహించింది.దక్షిణ మండలం అడిషనల్ డిసిపి ఆనంద్,ఫలక్‌నుమా ఎసిపి షేక్ జహంగీర్,చార్మినార్ ఎసిపి రుద్ర భాస్కర్,మీర్‌చౌక్ ఎసిపి దామోదర్‌రెడ్డిలు పరీక్షా కేంద్రాలు వద్ద పోలీస్ బందోబస్తు ఏర్పట్లను పరిశీలించారు.

## దివ్యాంగులకు పెన్షన్ పెంపు సంతోషదాయకం

**ఉద్యమ నేత, బిఆర్ఎస్ సీనియర్ నాయకులు ఆర్వీమహేందర్‌కుమార్**

గోషామహల్, జూన్ 11 ప్రభాతవార్త: తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కెసిఆర్ దివ్యాంగులకు ఏకంగా మూడు వేల నుంచి నాలుగువేల రూపాయల116 రూపాయలు పెంచడం పట్ల ఉద్యమ నేత,బిఆర్ఎస్ సీనియర్ నాయకులు ఆర్వీమహేందర్‌కుమార్ సంతోషం వ్యక్తం చేశారు.ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ భారత దేశంలోనే ఏ రాష్ట్రంలో కూడా ఇంతపెద్ద మొత్తంలో దివ్యాంగులకు 4116 ఆసరా పెన్షన్ అందించాలని నిర్ణయం తీసుకోవడంపట్ల దివ్యాంగులంతా ముక్త కంఠంతో స్వాగతిస్తున్నట్లు తెలిపారు.దేశంలో ఎక్కడ లేని విధంగా తెలంగాణ రాష్ట్రంలో వందలాది మందికి సంక్షేమ పథకాలను అందిస్తున్న గొప్ప నాయకుడు ముఖ్యమంత్రి కెసిఆర్ అని అన్నారు.

## లంబాడితండలో సిఎం కెసిఆర్ చిత్రపటానికి పాలాభిషేకం

చిక్కడపల్లి, జూన్ 11 ప్రభాతవార్త: దివ్యాంగులకు ఆశాజ్యోతి సిఎం కెసిఆర్ అని బిఆర్ఎస్ నేత, మాజీ కార్పొరేటర్ వి.శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. ఆదివారం బాగ్‌లింగంపల్లి లంబాడితండలో దివ్యాంగుల ఫించన్‌ను వచ్చే నెల నుంచి రూ.1000 పెంచుతున్నట్లు సిఎం కెసిఆర్ ప్రకటించడం పట్ల ఆనందం వ్యక్తం చేస్తూ స్థానిక బిఆర్ఎస్ నేతలు కుమార్ నాయక్, నవీన్‌నాయక్ సంయుక్త ఆధ్వర్యంలో సిఎం కెసిఆర్ చిత్రపటానికి పాలాభిషేకం కార్యక్రమం జరిగింది. ముఖ్యఅతిథిగా హాజరైన శ్రీనివాస్‌రెడ్డి మాట్లాడారు. కార్యక్రమంలో బిఆర్ఎస్ నేతలు సిరిగిరి శ్యామ్, కార్తీక్‌యాదవ్, నవీన్‌నాయక్, సత్యనారాయణ, వంశీ, అజ్జు, సాయియాదవ్, శంకర్, త్రినాథ్ తదితరులు పాల్గొన్నారు.

## అమ్మవారి అశీస్సులు అందరిపైన ఉండాలి



శ్రీనల్లపోచమ్మ అమ్మవారికి పూజలు నిర్వహిస్తున్న మహాలక్ష్మీరామన్‌గౌడ్

హైదరాబాద్, జూన్ 11 ప్రభాతవార్త: శ్రీనల్లపోచమ్మ అమ్మవారి అశీస్సులు అందరిపైన ఉండాలని, వర్షాలు బాగా కురిసి పంటలు బాగా పండాలని, ప్రజలు ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో జీవించాలని హిమాయత్‌నగర్ డివిజన్ కార్పొరేటర్ జి.మహాలక్ష్మీ రామన్‌గౌడ్ అమ్మవారిని వేడుకున్నారు. విఠల్‌వాడిలోని శ్రీనల్లపోచమ్మ అమ్మవారి దేవాలయం షోడశ 16 వార్షికోత్సవ వేడుకలు ఆదివారం ఘనంగా జరిగాయి. ఈ వేడుకల్లో ఆమె పాల్గొని అమ్మవారికి ప్రత్యేకంగా పూజలు నిర్వహించారు. అంతకు ముంది అమ్మవారికి అష్టోత్తర శత కలాశాభిషేకం, దుర్గా రుద్ర హవనం, అలంకారం, అర్చన సేవలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున భక్తులు పాల్గొన్నారు. అనంతరం శ్రీనల్ల పోచమ్మ దేవాలయం కమిటి అన్న ప్రసాద వితరణ గావించింది. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర నాయకుడు జి.రామన్‌గౌడ్, దేవాలయం కమిటి సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.

## పేద ప్రజల ఆకలి తీర్చడం గొప్పవరం సినీహీరో విజయ భాస్కర్



నిలోఫర్ హాస్పిటల్ వద్ద అన్నదానం చేస్తున్న సినీహీరో విజయ భాస్కర్

మెహిదీపట్నం, జూన్ 11, ప్రభాతవార్త : పేద ప్రజల ఆకలి తీర్చడం గొప్పవరమని సినీహీరో విజయ భాస్కర్ అన్నారు. ఆదివారం నిలోఫర్ ఆసుపత్రి వద్ద రెడీ టూ సర్వ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమాన్ని రోగులకు వారి సహాయకులు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సినీహీరో విజయ భాస్కర్ పాల్గొని అన్నదానం నిర్వహించిన అనంతరం మాట్లాడారు. సేవా కార్యక్రమాలు పేద ప్రజలకు ఎంతగానో ఉపయోగపడతాయన్నారు. నీలోఫర్ హాస్పిటల్‌కు ఎంతో మంది నిరుపేదలైన రోగులు వారికి సహాయకులు వస్తారని వారికి సమయానికి బోజనం ఏర్పాటు చేయడం ఎంతో సంతోషకరమన్నారు. రెడీ టూ సర్వ్ ఫౌండేషన్ చేస్తున్న సేవలు అభినందనీయమన్నారు. కార్యక్రమంలో జూనియర్ పవన్ కళ్యాణ్, డాక్టర్ మధు రెడ్డి, డాక్టర్ రాజేష్, బొల్లం భాగ్యరాజ్, రెడీ టూ సర్వ్ ఫౌండేషన్ చైర్మన్ పెద్ది శంకర్, కో-ఆర్డినేటర్ ప్రకాష్, శివనేత, నితిన్, ప్రవీణ్, బీటీ నాయుడు, మోహంతు, నితిన్, లక్ష్మణ్‌లు పాల్గొన్నారు.

## ప్రజా సమస్యల పరిష్కారించడమే ధ్యేయం : ఆదం సంతోష్



అడ్డగుట్ట బస్తీ పోరులో అడ్డగుట్ట కాంగ్రెస్ నేతలు ఆదం సంతోష్ కుమార్

అడ్డగుట్ట, జూన్ 11 ప్రభాతవార్త: సికింద్రాబాద్ అసెంబ్లీ నియోజకవర్గంలో ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను పరిష్కరించడమే తన ధ్యేయంగా పనిచేస్తున్నామని టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆదం సంతోష్ కుమార్ తెలిపారు. శనివారంరాత్రి అడ్డగుట్టలో నిర్వహించిన బస్తీ పోరు కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడినప్పటికి ప్రజల బతుకులు మారలేదన్నారు. సికింద్రాబాద్ అసెంబ్లీ ప్రజల సమస్యలు తెలుసుకోవడానికి కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో బస్తీ పోరు కార్యక్రమాన్ని నిర్వహించామన్నారు. నియోజకవర్గంలో 10 వేల డబుల్ బెడ్‌రూమ ఇండ్లు నిర్మిస్తామన్న డిప్యూటీ స్పీకర్ పద్మారావు గౌడ్ కనీసం 500 ఇండ్లు కూడా నిర్మించిన దాఖలాలు లేవన్నారు. ఆసియాలో అతి పెద్ద మురికివాడగా పేరొందిన అడ్డగుట్ట ఆవిర్భావించి 40 యేండ్లు గడిచిన డ్రైనేజీ సమస్య పరిష్కారం కాలేదన్నారు. 40 పడకల ఆసుపత్రి కూడా నిర్మించిన దాఖలాలు లేవన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్.ఎస్.యు.ఐ.రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఆదం సృజన్‌కుమార్, మాజీ కార్పొరేటర్ ఆదం ఉమా దేవి, కాంగ్రెస్ నేతలు గంట రాజు సాగర్,సందీప్ రాజ్, అమర్‌నాథ్ గౌడ్, అనీల్, శ్రీహరి, శాస్త్రీ, నాగభూషణం, యూసుఫ్, జాఫర్, సంతోష్,దర్శన్ తదితరులు పాల్గొన్నారు.

## సిఎం చిత్రపటానికి పాలాభిషేకం

అఫ్జల్‌గంజ్,జూన్ 11 ప్రభాతవార్త: తెలంగాణ రాష్ట్రంలో వికలాంగులకు 3మూడు వేల రూపాయల నుంచి నాలుగు వేల రూపాయలకు పెంచడం పట్ల ముఖ్యమంత్రి కెసిఆర్ చిత్ర పటానికి నాంపల్లి నియోజకవర్గం బిఆర్ఎస్ నాయకులు,కార్యకర్తలు కలిసి పాలాభిషేకం చేశారు.మెహదివట్నం డివిజన్ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు మెట్టు నటరాజ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో నాంపల్లి నియోజక వర్గం బిఆర్ఎస్ ఇన్‌చార్జ్ సిహెచ్ ఆనంద్‌కుమార్‌గౌడ్ బిఆర్ఎస్ నాయకులు,కార్యకర్తలతో కలిసి కెసిఆర్ చిత్ర పటానికి పాలాభిషేకం చేశారు.ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ వికలాంగులకు మూడు వేల నుంచి నాలుగు వేల రూపాయలు పెంచడం సంతోషదాయకమన్నారు.ఈకార్యక్రమంలో బిఆర్ఎస్‌నాయకులు అశోక్,బాబా, అబిషేక్,మురళీ,మాజిద్,లక్ష్మినారాయణ,మురళీ,అబ్దుల్ ఖలీం, నయీమ్, బాలచందర్,దినేష్,నవీన్,భారత్ తదితరులు పాల్గొన్నారు.



వికలాంగులకు మిఠాయిలను పంచి పెడుతున్న ఇన్‌చార్జ్ సిహెచ్.ఆనంద్‌కుమార్‌గౌడ్

## మోదీ 9ఏళ్ల కాలంలో అనేక సంక్షేమ కార్యక్రమాలు

**బీజేపీ నాయకులు వడ్డేపల్లి శరణ్ కుమార్**

బేగంపేట జూన్ 11,ప్రభాతవార్త : కేంద్రం లో నరేంద్ర మోదీ నేతృత్వంలోని భారతీయ జనతాపార్టీ ప్రభుత్వం గడచిన 9ఏళ్లలో అనేక అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రవేశపెట్టి అమలు చేసిందని కూకట్‌పల్లి నియోజకవర్గం బీజేపీ నాయకులు వడ్డేపల్లి శరణ్ కుమార్ అన్నారు.కూకట్‌పల్లి నియోజకవర్గం పరిధిలోని 119డివిజన్ స్వర్గధామ నగర్ లో ఆదివారం భారతీయ జనతాపార్టీ నాయకుల ఆధ్వర్యంలో ఇంటింటికి బీజేపీ భరోసా యాత్రను నిర్వహించారు.12వ రోజు యాత్రలో మేడ్చల్ జిల్లా అధ్యక్షులు పన్నాల హరీష్ రెడ్డి,రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సూర్యారావు బీజేపీ సీనియర్ నాయకులు వడ్డేపల్లి రాజేశ్వరరావు, మూసాపేట కార్పొరేటర్ కె.మహేందర్‌లు ఇంటింటికి వెళ్తూ గడప గడప తిరుగుతూ కేంద్ర ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి కరపత్రాలను అందజేస్తూ ప్రచారం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి పప్పు పటేల్,జిల్లా కిసాన్ మోర్చా అధ్యక్షులు తిరుపతి ,డివిజన్ అధ్యక్షులు సంతోష్‌గౌడ్,రాజముత్తుల ,నాయకులు ధర్మారావు,సాధు ప్రతాప్ రెడ్డి,అమర్ గౌడ్,రఘు,లక్ష్మి,కళ్యాణ్,వెంకటేష్ ,సాయి,లోకేష్ ,చతుర్వేద,వాణి,తులసి,బీజేవైఎం నాయకులు శేఖర్,కార్తీక్ ,భగత్,అనిల్,సాయి చరణ్,చైతన్య,నిఖిల్,అభిషేక్,రాష్ట్ర జిల్లా సీనియర్ నాయకులు వివిధ డివిజన్ల అధ్యక్షులు కార్యకర్తలు పార్టీ సభ్యులు పాల్గొన్నారు.

## సికింద్రాబాద్ పార్లమెంట్ నియోజకవర్గంలో కేంద్రమంత్రి విస్తృత పర్యటన



లాలాగూడలో పర్యటిస్తున్న కేంద్రమంత్రి కిషన్ రెడ్డి

మెట్టుగూడ, జూన్ 11 ప్రభాతవార్త: దీర్ఘకాలికంగా రైల్వే సంబంధిత సమస్యలతో స్థానికులు ఇబ్బందులు పడుతున్న నేపథ్యంలో కేంద్రమంత్రి కిషన్ రెడ్డి సంభందిత అధికారులతో కలిసి సికింద్రాబాద్ పార్లమెంట్ నియోజక వర్గంలో కేంద్రమంత్రి కిషన్ రెడ్డి విస్తృతంగా పర్యటించారు. రైల్వే అధికారులు, జీహెచ్ఎంసీ అధికారులతో మాట్లాడి సమస్యను తెలుసుకున్న మంత్రి ప్రజలకు ఇబ్బందికరంగా ఉన్న సమస్యలను వెంటనే పరిష్కరించేందుకు ముందుకురావలని సూచించారు. మొదట ఆయన లాలాపేట్, లాలాగూడ, మెట్టుగూడ రాంగోపాల్ పేట్ ప్రాంతాల్లో రైల్వే అధికారులతో కలిసి పర్యటించారు. విజయపురి కాలనీ నుంచి లాలాగూడ పిఎస్‌క వెళ్లే రోడ్డులో రైల్వే అధికారులు కార్లు వంటి పెద్ద వాహనాలు వెళ్లకుండా ఇనుప కేడ్లను నిర్మించారు.దీంతో విజయపురికాలనీ వెల్ఫేర్ అసోషియేషన్ అధ్యక్షులు ఎం.నాగరాజారావు, కార్యదర్శి కె.శ్రీనివాస్ రెడ్డి కోషాదికారి ఎండిపి రావుతో పాటు పలువురు మంత్రి కిషన్ రెడ్డిని కలిసి పలుమార్లు వినతిపత్రాలను అందజేశారు. దీంతో మంత్రి స్పందించి ఘటనా స్థలానికి వచ్చి ప్రజలకు ఇబ్బందికరంగా మారిన భారి కేడ్లను తొలగించాలని ఆదేశించారు. అదేవిదంగా లాలాపేట్ నుంచి సత్యనగర్ వెళ్లే రోడ్డు సమస్యను కూడా పరిష్కరించాలని ఆదేశించారు. ఈ సందర్భంగా మంత్రి కిషన్ రెడ్డి మాట్లాడుతూ నగరంలో రోజు రోజుకు విస్తరిస్తున్న నేపథ్యంలో ప్రతి ఒక్కరు భాద్యతగా మెలగాలని పరిసరాలను పరిశుభ్రంగా ఉండేలా చూసుకోవాలని సూచించారు. ప్రభుత్వం కొత్తలేఅవుట్లను చేసే సమయంలో పిల్లలకు ఆటస్థలాలు తప్పనిసరిగా ఉండేలా ఆదేశాలు ఇవ్వాలని కోరారు. అదేవిదంగా లాలాగూడ పోలీస్ స్టేషన్‌ను కూడా ఆయన సందర్శించి ఇన్స్‌పెక్టర్ మధులతతో మాట్లాడి క్రైం వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు శ్యామ్ సుందర్ గౌడ్, మాజీ మేయర్ బండకార్తికచంద్రారెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి మేకల సారంగపాణి, ఆదం విజయ్‌కుమార్, అసెంబ్లీ కన్వీనర్ నాగేశ్వర్ రెడ్డి, హరి, వీరన్న, శారధా మల్లేష్, గణేష్ ముదిరాజ్‌తో పాటు విజయపురి కాలనీ అసోసియేషన్ ప్రతినిధులు ఇక్బాల్ ఖురేసీ,పి.సరేందర్ కుమార్, నాగేశ్వర్‌రావు, మహేందర్ కుమార్, సుధీర్‌తో పాటు పలువురు పాల్గొన్నారు.

## అన్ని రంగాలలో దేశంలో మొదటి స్థానం సంపాదించుకున్న రాష్ట్రం తెలంగాణ



సూపరి పాలన టిఎన్‌జిఓ అధ్యక్షులు డాక్టర్ ఎస్.ఎం.ముజీబ్‌హుస్సేనీ, ఉద్యోగులు

గన్‌ఫౌండ్రి,జూన్ 11 ప్రభాతవార్త: తెలంగాణ నాన్ గజిటెడ్ హైదరాబాద్ జిల్లా అధ్యక్షులు డాక్టర్ ఎస్.ఎం.ముజీబ్‌హుస్సేనీ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది వేడుకల్లో భాగంగా సూపరి పాలనపై వివిధ విభాగాల యూనిట్ల అధ్యక్షులు, కార్యదర్శులతో కలిసి టి.ఎన్.జి.ఓ భవన్‌లో సదస్సు ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా రూరల్ డెవలప్‌మెంట్ జాయింట్ డైరెక్టర్ నరేంద్ర నాథ్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తరువాత తొమ్మిది సంవత్సరాలల్లో సాధించిన ప్రగతి విశేషమన్నారు.ముజీబ్‌హుస్సేనీ మాట్లాడుతూ అన్ని రంగాలలో దేశంలో మొట్ట మొదటి స్థానం సంపాదించుకున్న ఏకైక రాష్ట్రం తెలంగాణ అని గర్వంగా తెలిపారు. ఈకార్యక్రమంలో కార్యదర్శి ఎం.విక్రమ్‌కుమార్, జిల్లా కార్యానిర్వాహక అధ్యక్షులు కె.ఆర్.రాజ్‌కుమార్,ఉపాధ్యక్షులు కె.శ్రీనివాస్, వైదిక్‌శాస్త్రి,శంకర్,హరిబాబు,నరేష్‌కుమార్‌లతోపాటు తెలంగాణ వివిధ విభాగాల అధ్యక్షులు,కార్యదర్శులు, ప్రాథమిక సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ ఖ్యాతిని ఇనుమడింపచేస్తున్న నృత్య ప్రదర్శనలు



కళాకారులను సత్కరించిన దృశ్యం

చిక్కడపల్లి, జూన్ 11 ప్రభాతవార్త: తెలంగాణ అవతరణ దశాబ్ది ఉత్సవాలో భాగంగా ఆదివారం చిక్కడపల్లి శ్రీ త్యాగరాయ గానసభలోని కళావేంకట దీక్షితులు కళావేదికలో రాగ ఫైన్ ఆర్ట్స్ అకాడమి ఆధ్వర్యంలో తెలుగు భాష గొప్పతనాన్ని, తెలంగాణ ఖ్యాతిని ప్రతిబింబించే విధంగా పాటలు చిన్నారుల సాంస్కృతిక కార్యక్రమాలు అందరిని అలరించాయి. చక్రవర్తి, రంజని, రాగలు తెలంగాణ ఖ్యాతిని తెలియజేసే విధంగా పాటలు పాడారు. చిన్నారుల నృత్యప్రదర్శనలు చేశారు. నృత్యం చేసిన చిన్నారులు పార్థవి, కీర్తన, గీతిక, మాళవిక అద్భుతంగా ప్రదర్శించారు. ముఖ్యఅతిథులుగా ఇంటర్‌డిస్ట్రిక్ట్ ఎగ్జామినేషన్ బోర్డు సభ్యుడు ఈశ్వరయ్య చిన్నారులను ఉద్దేశించి ప్రసంగించారు. చిన్నారులు నిర్వహించిన నృత్య ప్రదర్శనలు తెలంగాణ ఖ్యాతిని తెలియజేసే విధంగా ఉన్నాయన్నారు. నృత్యగురువు మధుబాబు, సంస్థ నిర్వాహకులు రంజని రాగ తదితరులు పాల్గొన్నారు.

## రాజేంద్రనగర్ నియోజకవర్గంలో ఎంఐఎం విజయం ఖాయం : ఎమ్మెల్సీ మీర్జా రెహ్మాత్ బేగ్



మైలార్‌దేవ్‌పల్లి,జూన్ 11 ప్రభాతవార్త : రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో రాజేంద్రనగర్ అసెంబ్లీ నియోజకవర్గంలో ఎంఐఎం పార్టీ తప్పకుండ విజయం సాధిస్తుందని మీర్జా రెహ్మాత్ బేగ్ అన్నారు.రాజేంద్రనగర్ డివిజన్ ఎంఐఎం అధ్యక్షులు షేక్ రియాజ్ ఆధ్వర్యంలో పలువురు యువకులు మజ్లిస్ పార్టీలో చేరారు.పార్టీలో చేరిన యువకులకు ఎమ్మెల్సీ రెహ్మాత్ బేగ్ మజ్లిస్ కండువాలు కప్పి ఆహ్వానించారు.ఈ సందర్భంగా మజ్లిస్ నాయకులు ర్యాలీ నిర్వహించారు. అనంతరం ఎమ్మెల్సీ రెహ్మాత్ బేగ్ మాట్లాడుతూ రాబోయే ఎన్నికల్లో రాజేంద్రనగర్‌లో ఎంఐఎం పార్టీ విజయం సాధించి తీరుతుందని ఆయన ధీమా వ్యక్తం చేశారు.ఎంఐఎం నాయకులు నవాజుద్దీన్, తాహెర్ ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.


బండకుంట తండాలో నెలకొరిగిన భారీ వృక్షాని జెసిబితో తొలగిస్తున్న సర్పంచ్ దృశ్యం

## గాలి,వాన బీభత్సానికి నెలకొరిగిన వృక్షాలు
### జెసిబి సహాయంతో చర్యలు చేపట్టిన సర్పంచ్
### సర్పంచ్‌కు కృతజ్ఞతలు తెలిపిన గిరిజనులు

**నందిగామ జూన్11,ప్రభాతవార్త :** గాలీ,వాన బీభత్సానికి జనం, పశుపక్షాదులు విలవిల లాడాయి.నందిగామ గ్రామపంచాయతీ పరిధి లోని బండకుంట తండా,పెద్దకుంట తండాలో భారీ ఈదురు గాలుల కు ఎళ్లనాటి భారీ వృక్షం నెలకొరిగింది.వర్షం సృష్టించిన బీభత్సవా నికి రహదారులు ధ్వంసమై జనం రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడింది. ఒక పక్క భారీ ఈదురుగాలులతో వర్షం కుండపోతగా కురవడంతో విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడి రాత్రంతా నర కం చవిచూశారు.గిరిజన ప్రజల ఇబ్బందులను తెలుసుకున్న సర్పంచ్ జిల్లెల వెంకట్ రెడ్డితో పాటు జె.విఆర్ గణేష్,యువసేన జేసిబి సహా యంతో యుద్ధప్రాదిపదికన చర్యలు చేపట్టారు.వర్షానికి కోతకు గురైన రహదారిని మరమ్మత్తులు చేయించారు.తండాలలో నెలకొన్న సమస్య లను సత్వరమే పరిష్కరించిన సర్పంచ్ జిల్లెల వెంకట్ రెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.ఈ సేవా కార్యక్రమాల్లో బండకుంట,పెద్దకుంట తండాల గిరిజనులు,యువకులు,తదితరులు పాల్గొన్నారు.

## శోభాకృత్‌లో.. అందరికి శుభాలు చేకూరాలి
### ఉమ్మడి మండలాల మాజీ జడ్పివైస్ చైర్మన్ నవీన్ రెడ్డి


హనుమాన్ దేవాలయంలో పూజలు చేస్తున్న నవీన్‌రెడ్డి కుటుంబ సభ్యులు

**నందిగామ జూన్11,ప్రభాతవార్త :** లోక కళ్యాణం కోసం,సమస్తమా నవ జీవకోటి మనుగడ కోసం దైవం మానవ రూపంలో వెలిశారని, శోభాకృత్ నామ సంవత్సరంలో ప్రజలందరికి శుభాలు కల్గాలని ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా మాజీ జడ్పివైస్ చైర్మన్ నాగరకుంట నవీన్ రెడ్డి భగవంతుని వేడుకున్నారు.నందిగామ మండలం మొదళ్ల గూడెం గ్రామంలో గత మూడు రోజుల నుండి గ్రామంలో బోడ్రాయి. మైసమ్మ,పోచమ్మ, విగ్రహాప్రతిష్ఠలతో పాటు స్థానిక హనుమాన్ దేవాలయంలో యజ్ఞాలు ,హోమాలు నిర్వహించారు.సర్పంచ్ నాగర కుంట ఉమాప్రవీణ్ కుమార్ రెడ్డి,ఆధ్వర్యంలో అత్యంత భక్తిశ్రద్ధలతో కనుల పండువుగా జరిగిన ఈ వేడుకలకు షాద్‌నగర్ నియోజకవర్గం లోని అన్ని మండలాల నుండి ఆయా పార్టీలకు చెందిన రాజకీయ ప్రముఖులు, అధికారులు,భక్తజనులు భారీ సంఖ్యలో హాజరై వేడుకల ను విజయవంతం చేశారు.ఈ సందర్భంగా మహబూబ్‌నగర్ మాజీ పరిషత్ వైస్ చైర్మన్ ఎన్.లక్ష్మినవిన్ రెడ్డిలు కృతజ్ఞతలు తెలిపారు.

## బాలికలకు యుద్ధ విద్యలు అవసరం


విద్యార్థులకు ప్రశంసపత్రాలను అందజేస్తున్న దృశ్యం

**జిల్లెడు చౌదరిగూడ, జూన్ 11,(ప్రభాతవార్త):** బాలికలకు యుద్ధ విద్యలు ఎంతో అవసరమని చౌదరిగూడ సర్పంచ్ గూడ వెంకటస్వా మి అన్నారు. ఆదివారం గ్రామంలోని దక్ష పాఠశాల ఆవరణలో కుంగ్ ఫూ విద్యార్థులకు బెల్టు గ్రేడ్‌పై శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మాస్టర్ రాజు విద్యార్థులకు అవగాహన కల్పించారు. మండలంలోని రావిర్యాల, కాస్లాబాద్‌తాండ, పీర్జాపూర్ గ్రామాల నుంచి 30మంది విద్యార్థులు పాల్గొన్నట్లు తెలిపారు. కుంగ్ ఫూ విద్యార్థులకు బెల్టు గ్రేడ్ పరీక్షలు నిర్వహించి ప్రశంసపత్రాలను అంద జేశారు. మాస్టర్ రమేష్, నందు, పాఠశాల కరస్పాండెంట్ రమేష్, యాదయ్య, తదితరులు పాల్గొన్నారు.

## సిఎం సహాయనిధి పేదలకు వరం

**తలకొండపల్లి జూన్11,ప్రభాతవార్త :** సిఎం సహాయనిధి పేదలకు వరంగా మారిందని ఆమనగల్లు మార్కెట్ కమిటీ చైర్మన్ నాలాపురం శ్రీనివాస్‌రెడ్డి పేర్కొన్నారు. తలకొండపల్లి మండల పరిధిలోని పాతకో ట తండా గ్రామపంచాయతీకి చెందిన పాత్లావత్ పాండుకు ముఖ్య మంత్రి సహాయనిధి నుండి ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ సహకారంతో మంజూరైన 30వేల రూపాయలను సిఎంఆర్ఎఫ్ చెక్కును ఆమనగ ల్లు మార్కెట్ కమిటీ చైర్మన్ నాలాపురం శ్రీనివాస్ రెడ్డి అందజేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ గ్రామ కమిటీ అధ్యక్షుడు చుక్కాపూర్ రైతు గ్రామ కమిటీ అధ్యక్షుడు మల్లారెడ్డి,వార్డు మెంబర్ శ్రీను, బిఆర్ఎస్ నాయకులు కర్ణాకర్ రెడ్డి,రంగారెడ్డి,మదవ్ చారి,సిహెచ్ మల్లేష్,తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్సీ


మృతుడి కుటుంబ సభ్యులను పరామర్శిస్తున్న ఎమ్మెల్సీ

**తలకొండపల్లి జూన్11,ప్రభాతవార్త:** తలకొండపల్లి మండల పరిధిలోని వెంకట్రావుపేటకి చెందిన శ్రీనివాస్ ఇటీవల మరణించడం తో విషయం తెలుసుకున్న ఎమ్మెల్సీ కసిరెడ్డి నారాయణ రెడ్డి వారి ఇంటికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించి మనోధైర్యం చెప్పా రు. అనంతరం ఆర్థిక సహాయం 5వేల రూపాయలను అంద జేశారు. మాజీ ఎంపిపి రఘురాములు,తదితరులు పాల్గొన్నారు.

## జడ్పిటిసిని కలిసిన పలువురు నాయకులు

**తలకొండపల్లి జూన్11,ప్రభాతవార్త :** తలకొండపల్లి మండల పరిధి లోని పాతకోట తండా గ్రామపంచాయతీకి చెందిన ఉప సర్పంచ్ కత్రావత్ పద్మ గురుసింగ్,రామ్‌చందర్,కిషన్,పాండులు జడ్పిటిసి ఉప్పల వెంకటేష్ చేస్తున్న సేవా కార్యక్రమాలకు ఆకర్షితులై ఆదివారం ఉప్పల వెంకటేష్ నాయకత్వంలో పనిచేయడానికి ఆదివారం జడ్పి టిసి ఉప్పల వెంకటేష్‌ను కలిశారు.ఈ కార్యక్రమంలో ఎంపిపి నిర్మల శ్రీశైలం గౌడ్,మండల సర్పంచ్‌ల సంఘం అధ్యక్షుడు గోపాల్ నాయక్, సర్పంచ్ లలిత జ్యోతయ్య,వెంకటేష్,ఓయూ నాయకుడు విజేందర్,తదితరులు పాల్గొన్నారు.


మార్కెట్ కమిటీ వైస్ చైర్ పర్సన్‌ను సన్మానిస్తున్న యాదవ సంఘం నేతలు

## మార్కెట్ కమిటీ వైస్ చైర్ పర్సన్‌కు సన్మానం

**కొడంగల్ రూరల్, జూన్ 11 (ప్రభాతవార్త) :** కొడంగల్ మార్కెట్ కమిటీ వైస్ చైర్ పర్సన్ వాణిశ్రీ మధుయాదవ్‌ను యాదవ సంఘం నియోజకవర్గ నాయకులు సన్మా నించారు. ఆదివారం కొడంగల్‌లో బొంరాస్‌పేట్, కోస్గి, దుద్యాల, మద్దూర్, దౌల్తా బాద్ మండలాలకు చెందిన యాదవ సంఘం నాయకులు పకీరప్ప, మధు, దత్తు, యం.బస్వరాజ్, సంజీవ్, రమేశ్, శ్రీనివాస్, రామకృష్ణ, బి.శ్రీనివాస్, బాలప్ప, రాములు, చంద్రమోహన్, హన్మంతు, నర్సిములు, గోపాల్, మల్లేశ్, రఘు, వెంకటేశ్, హన్మంతు తదితరులు ఆమెను పూలమాలలు, శాలువాలతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.

**ఆసరా పింఛన్‌ల పెంపుపై హర్షం**

సీఎం కేసీఆర్ దివ్యాంగులకు ఆసరా పింఛన్‌లను పెంచడంతో దివ్యాంగులు హర్షం వ్యక్తం చేశారు. ఆదివారం స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మున్సిపల్ కౌన్సిలర్ మధుసూదన్‌యాదవ్ ఆధ్వర్యంలో దివ్యాంగులు సీఎం కేసీఆర్ చిత్రప టానికి క్షీరాభిషేకం చేశారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ రమేశ్‌బాబు, దివ్యాంగుల సంఘం మండల అధ్యక్షుడు అనంతరాములు, మండల మహిళా సమాఖ్య అధ్యక్షు రాలు అంజమ్మ, కార్యదర్శి మైమూదాబేగం, సెర్ప్ సీసీ గుమ్మి రాములు, పీడబ్ల్యూ డీ సీసీ మోనమ్మ, సీఆర్పీ మంగమ్మ, లక్ష్మీ, మండలంలోని వివిధ గ్రామాల దివ్యాం గులు, సంఘం అధ్యక్ష, కార్యదర్శులు పాల్గొన్నారు.

## బిఎస్పీతోనే బహుజనులకు రాజ్యాధికారం
### బిఎస్పీ చేవెళ్ల నియోజకవర్గం ఉపాధ్యక్షుడు అబ్రహం లింకన్


ఎన్కేపల్లిలో నూతనంగా ఎన్నికైన బిఎస్పీ గ్రామ కమిటీ

**మొయినాబాద్, జూన్ 11 ప్రభాతవార్త:** బిఎస్పీ పార్టీతో మాత్రమే బహుజనులకు రాజ్యాధికారం దక్కుతుందని బిఎస్పీ చేవెళ్ల నియోజకవర్గం ఉపాధ్యక్షుడు అబ్రహం లింకన్ అన్నారు. మండల కన్వీనర్ చేవెళ్ల ప్రభు చరణ్ ఆధ్వర్యంలో ఆదివారం మొ యినాబాద్ మండలంలోని ఎన్కేపల్లి గ్రామంలో బిఎస్పీ గ్రామ కమిటీని నూతనంగా ఎన్నుకున్నారు. నూతనంగా ఎన్నికైన అధ్యక్ష, కార్యదర్శులకు అబ్రహం లింకన్, చరణ్ కండువా వేసి పార్టీలోకి ఆహ్వానించి ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా అబ్రహం లింకన్ మాట్లాడుతూ కేంద్రంలో బిజెపి, రాష్ట్రంలో టిఆర్ఎస్ పార్టీ నిత్యం ప్రజల రక్తాన్ని పట్టిపీడిస్తున్నాయని అన్నారు. ఏ రాజకీయ పార్టీలోనూ సమన్యాయం లేదని, జనాభా దామాష ప్రకారం బహుజనులకు రాజ్యాధికారం ఎన్నటికీ ఈ అగ్రవర్ణ పార్టీలో ఇవ్వరని అన్నారు. బహుజనులకు రాజ్యాధికారం కా వాలంటే కేవలం బిఎస్పీతోనే సాధ్యమని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో డా.ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ నాయకత్వంలో తెలంగాణ రాష్ట్రమంతా బహుజనవాదం చాప కింద నీరులా ప్రతి గడపకు ప్రతి ఇంటికి చేరిందని అన్నారు. టిఆర్ఎస్ పార్టీకి ఎన్నికలు వచ్చినప్పుడు ప్రజలు గుర్తుకు వస్తారని, ఆ తర్వాత పారిశ్రామికవేత్తలు గుర్తొస్తారని ఎద్దేవా చేశారు. బహుజ నులంతా, ఎస్సీ, ఎస్టీ, బిసి మైనార్టీ అగ్రకుల పేదలంతా ఏకతాటిపైకి రావాలని పిలుపునిచ్చారు.

## గురుకులాల్లో 5వ తరగతిలో ప్రవేశానికి గడువు పెంపు

**మొయినాబాద్, జూన్ 11 ప్రభాతవార్త:** తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల విద్యాలయాల్లో 5వ తరగతిలో ప్రవేశానికి ప్రవేశపరీక్ష ద్వారా ఎంపికైన విద్యార్థులకు ప్రవేశ గడువు తేదీని ఈ నెల 12 నుంచి 15 వరకు పొడిగించారు. ఎంపికైన విద్యార్థినీ విద్యార్థులు ఏవైనా ఇతర కారణాల వల్ల 12వ తేదీలోగా వెళ్లలేకపోయి నచో జూన్ 15వ తేదీలోగా తాము ఎంపికైన పాఠశాలలో చేరాలని రంగారెడ్డి, హైదరాబాద్ ప్రాంతీయ సమన్వయాధికారి డా.శారదావెంకటేష్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు.

## సాయిగీతాశ్రమంలో ఉచిత కంటి వైద్య శిబిరం

**మేడ్చల్, జూన్ 11. ప్రభాతవార్త :** గుండ్లపోచంపల్లి మున్సిపాలిటిలోని కండ్లకో యలో గల సాయిగీతాశ్రమంలో ఉచిత కంటి వైద్య శిబిరాన్ని నిర్వ హించారు. ఆదివారం ఉదయం నుండి సాయంత్రం వరకు సుమారు వెయ్యి మంది రోగులకు కంటి పరీక్షలు నిర్వహించి, అవసరమైన వారికి కంటి అద్దాలతో పాటు మందులను పంపిణీ చేసినట్లు ఆశ్రమ మేనేజర్ శ్రీని వాస్ తెలిపారు. ఆశ్రమం ఆధ్వర్యంలో తరుచుగా ఉచిత వైద్య శిబిరాలు నిర్వహిస్తున్నామని ఈ అవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఆశ్రమ మేనేజర్ శ్రీనివాస్ కోరాడు.

## ఉత్తమ కవులకు అరుదైన గౌరవం

**కొత్తూర్, జూన్ 11, ప్రభాతవార్త :** రాష్ట్రం తొమ్మిదేళ్ల విజయవంతంగా పూర్తి చేసుకుని 10వ వసంతంలోకి అడుగుపెట్టిన సందర్భంగా తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా 21రోజుల పాటు దశాబ్ది ఉత్సవాలు నిర్వహిస్తున్న విషయం తెలిసిందే. రోజుకో శాఖ ఆధ్వర్యంలో మేకలను వేస్తున్నారు. ఈ తొమ్మిదేళ్లలో కేసీఆర్ ప్రవేశపెట్టిన పథకాలు చేసినఅభివృద్ధిని ఈ వేడుకల భాగంగా ప్రజల్లోకి తీసుకెళ్తున్నారు. అందులో భాగం గా ఆదివారం తెలంగాణ సాహిత్య దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. సాహిత్య వైభవాన్ని చాటేలా వేడుకలు ఘనంగా ఏర్పాటు చేశారు. రాష్ట్రవ్యాప్తంగా 33జిల్లాలో రచన, పద్యం, కవిత్వంలో కవి సమ్మేళనాలు నిర్వహించారు. ఇందులో భాగంగా రంగారెడ్డి జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ఉత్తమ కవులకు అవార్డులు అందజేశారు. అందులో భాగంగా కొతూ_ర్ పురపాలికకు చెందిన కవి జాహంగీర్ జి, కొత్తూర్ మండలం మల్లాపూర్ గ్రామానికి చెందిన ఉత్తమ కవి అక్కి నరసింహాగౌడ్ వీరికి కలెక్టర్ చేతుల మీదుగా సత్కారించి వీరికి ప్రశంస పత్రాన్ని అందజేశారు.


మేడ్చల్‌లో ఆర్ఆర్ఆర్ కేంద్రం గురించి అవగాహన కార్యక్రమం

## నిరుపయోగ వస్తువులను ఆర్ఆర్ఆర్ కేంద్రంలో అందజేయాలి

**మేడ్చల్, జూన్ 11. ప్రభాతవార్త :** మేడ్చల్ మున్సిపాలిటిలోని 14వ వార్డు లో ఏర్పాటు చేసిన ఆర్ఆర్ఆర్ (రెడ్యూస్, రీయూజ్, రీ సైకిల్) కేంద్రం గురించిన అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇండ్లలో నిరుపయో గంగా ఉన్న ఎలక్ట్రా నిక్ వస్తువులు, బొమ్మలు, పుస్తకాలు, పాద రక్షలు, దుస్తులు తదితర వాటిని ఈ ఆర్ఆర్ఆర్ కేంద్రంలో అందజేయాలని వార్డు కౌన్సిలర్ శ్రీనివాస్‌రెడ్డి కోరాడు. ఎన్విరాల్‌మెంట్ ఇంజనీర్ జ్ఞానేశ్వర్‌రెడ్డి, సిబ్బంది, నాయకులు పాల్గొన్నారు.

## బిజెపిలో చేరిన పెద్దషాపూర్ నాయకులు


ఎమ్మెల్యే ఈటల రాజేందర్ సమక్షంలో బిజెపి చేరుతున్న యువకులు

**శంషాబాద్ జూన్11,ప్రభాతవార్త :** బిజెపి పార్టీ మైలార్ దేవ్ పల్లి కార్పొరేటర్ తోకల శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో హుజురాబాద్ ఎమ్మెల్యే ఈట రాజేందర్ సమక్షంలో పెద్దషాపూర్ తండా గ్రామాలకు చెందిన కార్యకర్తలు పెద్ద ఎత్తున బిజెపిలో చేరారు.శంషాబాద్ మండలంలోని పెద్దషాపూర్ గ్రామానికి చెందిన వివిధ పార్టీల యువకులు దాదాపు 100మంది ఆదివారం బిజెపిలో చేరారు.ఈ సందర్భంగా ఈటల రాజేందర్ మాట్లాడుతూ....భవిష్యత్తు బిజెపి దేనని రాష్ట్రంలో అధికారం లోకి రావడానికి నాయకులు,కార్యకర్తలు చిత్తశుద్ధితో పని చేయాలని సూచించారు. అట్టడుగు స్థాయి నుంచి కార్యకర్తల బలం ఉన్న ఏకైక పార్టీ బిజెపి అని బిజెపిలో యువకులు చేరడం ఎంతో సంతోషాన్ని కలిగిస్తున్నదని పేర్కొన్నారు.రాబోయే ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీని మట్టి కరిపించి బిజెపిని అధికారంలోకి తీసుకురావాలని ఆయన పిలుపునిచ్చారు.మైలార్‌దేవుపల్లి కార్పొరేటర్,జిహెచ్ఎంసి కౌన్సిల్ విప్ శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ....రాజేంద్రనగర్ నియోజకవర్గం అభివృద్ధి కోసం తెలు గుదేశంలో నుండి బిఆర్ఎస్‌లో చేరుతున్నట్లు అప్పట్లో ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ ప్రకటించిన ఆయన ఏమాత్రం నియోజకవర్గం అభివృద్ధికి కృషి చేయడం లేదని ఆరోపించారు.ప్రభుత్వ పథకాలు సైతం తన అనుచరులు బంధువులకు వర్తింప చేస్తున్నారని నిజమైన లబ్ధిదారులకు ప్రభుత్వ పథకాలు అందడం లేదని శ్రీనివాస్ రెడ్డి ఆరోపించారు.బిఆర్ఎస్ కాంగ్రెస్ పార్టీలకు చెందిన నాయకులు నరసింహ రమేష్ శ్రీకాంత్ మహేందర్ యాదవ్,శివలాల్ బాలు రాజేందర్,హనుమంతు, మల్లేష్, వెంకటేష్,తదితరులు పార్టీలో చేరారు.ఈ కార్యక్రమంలో సీనియన్ నాయకులు లక్ష్మణ్,నందు,తదితరులు పాల్గొన్నారు.

## అర్హులైన వారికే ఇళ్ళపట్టాలు
### ఇళ్ళ స్థలాల కోసం తాము డబ్బులెవరికి ఇవ్వలేదు
### లబ్దిదారుల ఎంపికలో నాయకుల, అధికారుల ప్రమేయం లేదు
### రుక్మాపూర్ ఉపసర్పంచ్ అనిత, లబ్దిదారులు


మాట్లాడుతున్న ఉపసర్పంచ్ అనిత, లబ్ధిదారులు

**పెద్దేముల్; జూన్ 11, ప్రభాతవార్త:** ఇళ్ళ స్థలాల కోసం తాము ఎవరికి డబ్బులు ఇవ్వలేదని, ఎమ్మెల్యే రోహిత్‌రెడ్డి కృషితోనే అర్హులకు ఇళ్ళ పట్టాలు అందజేసారని ఉపసర్పంచ్ అనిత, లబ్ధిదారులు జాల్ల సంగమ్మ, లక్ష్మి,భారతమ్మ తదితరులు పేర్కొన్నారు. అనర్హులకే ఇళ్ళ పట్టాలు అనే వార్త దిన పత్రికలలో ప్రచురితం కావడంతో ఆదివారం పెద్దేముల్ మండలం రుక్మాపూర్ గ్రామంలో లబ్ధిదారులతో కలిసి ఉపసర్పంచ్ అనిత విలేఖరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇళ్ళ స్థలాల కోసం డబ్బులు అడిగింది సర్పంచ్ భర్తేనని ఆరోపించారు. గ్రామం నుంచి రెండు జాబితాలను పంపించారని,రెండు జాబితాల లోని నిజమైన అర్హులను గుర్తించి ఎంపికచేసారని, లబ్ధిదారుల ఎంపికలో బిఆర్ఎస్ నాయకుల, సంబందిత అధికారులైన తహసిల్దార్,యంపిడిఓల ప్రమేయ మేమిలేదని అన్నారు. నిరుపేదలైన అర్హులకే ఇళ్ళపట్టాలు అందజేసారని,అందుకు కృషిచేసిన ఎమ్మెల్యేకు వారు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు, మాజీ సర్పంచ్ రమేష్,నాయకులు విఠోభా, రాందాసు, వీరప్ప, లక్ష్మన్,బాలు, బాబు, విజయ్,శ్రీనివాస్,శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## సిఐ క్రిష్ణంరాజుకు ఘనంగా వీడ్కోలు

**కందుకూరు, జూన్ 11, ప్రభాతవార్త:** కందుకూరు సిఐగా బదిలీపై వచ్చిన విష్ణు వర్ధన్‌రెడ్డి బాధ్యతలు చేపట్టగా ఇక్కడ ఇప్పటి వరకు సిఐ గా పనిచేసిన లిక్కి క్రిష్ణం రాజు బదిలీపై ఘట్‌కేసర్ మండలానికి వెళ్లారు. ఈ సందర్భంగా మండలంలో మూడు సంవత్సరాల కాలంపాటు పనిచేసిన క్రిష్ణంరాజు కు స్థానిక ప్రజలు ప్రజా ప్రతినిదులు పెద్దఎత్తున వీడ్కోలు పలికారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన వీడ్కో లు సమావేశంలో ప్రజా ప్రతినిదులు నాయకులు సామాన్య ప్రజలు ఘనంగా సత్క రించారు. కందుకూరు జెడ్పిటిసి బొక్క జంగారెడ్డి, పిఎసిఎస్ చేర్మెన్ డి చంద్రశేకర్, బిఆర్ఎస్ మండల అధ్యక్షులు మన్నె జయేందర్‌ముదిరాజ్, యువనాయకులు విష్ణేశ్వర్‌రెడ్డి, నియోజకవర్గం ఎస్‌సి సెల్ అధ్యక్షులు చిర్రసాయిలు, మాజీ సర్పంచ్ వి నర్సింహ్మా, గండు నర్సింహ్మా, కాకి నర్సింహ్మా, దుబ్బాక రాంచందర్, లచ్చానా యక్, వెంకటేష్, జైపాల్‌రెడ్డి, రూప్లానాయక్, రాజు, ప్రశాంత్‌చారి, కాకి దశరత, దీక్షిత్‌రెడ్డి, తాళ్ళకార్తీక్, బిజెపి రాష్ట్రనాయకులు దేవేందర్‌రెడ్డి పాల్గొన్నారు.


క్రికెట్ టోర్నమెంట్‌ను ప్రారంభిస్తున్న ఆర్‌బిఎల్ సంస్థ సిఇఓ శ్రీనివాస్‌రెడ్డి స్థానిక నాయకులు తదితరులు

## గ్రామీణ ప్రాంతాల నుండే దేశానికి ప్రాతినిధ్యం వహించిన క్రీడాకారులు ఎందరో ఉన్నారు
### ఆర్‌బిఎల్ సంస్థ సిఇఓ బుయ్యని శ్రీనివాస్‌రెడి

**పూడూరు. జూన్ 11, ప్రభాతవార్త :** ఆటలలో గ్రామీణ ప్రాంతాల నుండే దేశానికి ప్రాతినిధ్యం వహించిన క్రీడాకారులు ఎందరో ఉన్నారని ఆర్‌బిఎల్ సంస్థ సిఇఓ బుయ్యని శ్రీనివాస్‌రెడ్డి పేర్కొ న్నారు. ఆదివారం పూడూరు మండలం పరిధిలోని మన్నెగూడలో బిఎంఆర్ ట్రస్టు అద్వర్యంలో నిర్వహిస్తున్న జిల్లాస్థాయి క్రికెట్ టోర్నమెంట్‌ను టాస్‌వేసి ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువత చదువుతోపాటు ఆటల్లో రాణించాలని ఆకాంక్షించారు.గ్రామీణ ప్రాంతాలనుండే యువత మట్టిలో మా ణిక్యాల్లా ఆటల్లో రాణించి దేశానికి ప్రాతినిధ్యం వహించిన క్రీడాకా రులు ఎందరో ఉన్నారని గుర్తుచేశారు.ఆటల పోటీలలో ఓటమీ, గెలుపు సహజమని,ఓడినవారు నిరాశకు గురికాకూడదని,నేటి ఓటమి రేపటి గెలుపుకు నాందిగా భావించాలని వివరించారు. ఆటల్లో చురుకుగా పాల్గొనేవారికి శారీరక దారూఢ్యంతోపాటు మా నసికోల్లాంగా ఉండే అవకాశం ఉందని వివరించారు. అనం తరం ఆర్‌బిఎల్ సంస్థ సిఇఓను స్థానికులు శాలువా,పూల మాలలతో ఘ నంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో జిల్లా సర్పంచుల సం ఘం అద్యక్షుడు అశోక్‌రెడ్డి,పిఎసిఎస్ డైరెక్టర్ శ్రీశైలంగౌడ్, మం డల బిఆర్ఎస్ పార్టీ నాయకులు భాస్కర్‌రెడ్డి, గంగాధర్‌గౌడ్, వెం కటదాసు, బి నర్సింలు,సిరాజ్, బాలమణి, సాయి, సోహెల్ తది తరులు పాల్గొన్నారు.

## గ్రూప్-1 ప్రిలిమ్స్‌పరీక్షా కేంద్రాల్లో కలెక్టర్ ఆకస్మిక తనిఖీ


జిల్లా కేంద్రంలోని పరీక్షా కేంద్రంలో తనిఖీ చేస్తున్న కలెక్టర్ నారాయణరెడ్డి

**వికారాబాద్ జిల్లా ప్రతినిధి ప్రభాతవార్త**

తెలంగాణా రాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమీషన్(టీఎస్‌పీఎస్‌సీ) ద్వారా జిల్లా కేంద్రంలో నిర్వహించిన గ్రూప్-1 ప్రిలిమ్స్ పరీక్షా కేంద్రాల్లో జిల్లా కలెక్టర్ సి.నారాయణరెడ్డి ఆకస్మిక తనిఖీ చేశారు.ఆదివారం జిల్లా కేంద్రంలోని సిద్దార్ధ కళాశాల,జిల్లా పరిషత్ బాలికల పాఠశాలల్లో జరుగుతున్న గ్రూప్-1 ప్రిలిమ్స్ పరీక్షా కేంద్రాలను సందర్శించారు.ఈ సందర్భంగా పరీక్షా కేంద్రాలను సందర్శించి గ్రూప్-1 ప్రిలిమ్స్ పరీక్షా నిర్వహణ తీరును నిశితంగా పరిశీలిం చారు.అభ్యర్థుల హాజరు,సిబ్బంది హాజరు గురించి ఆరా తీశారు. పరీక్షా కేంద్రాల్లో సిసి కెమెరాల ఏర్పాట్లను పరిశీలించారు.పరీక్షా కేంద్రాల్లోకి మొబైల్ ఫోన్లు,స్మార్ట్ వాచ్,ఇతరాత్ర ఎలక్ట్రానిక్ ఉపకర ణాలకు అనుమతి లేనందున అభ్యర్థులను మెటల్ డిటెక్టర్‌లతో క్షుణ్ణంగా తనిఖీ చేసి పరీక్షా కేంద్రంలోకి అనుమతించారు. కలెక్టర్‌తో పాటు పరీక్షల చీఫ్ సూపరిండెంట్ శివారెడ్డి,లైసెన్ ఆఫీసర్ రమేష్,విద్యాశాఖ ఏడీ అబ్దుల్ ఘనీ ఉన్నారు.

## కుమ్మరుల సంక్షేమానికి ప్రభుత్వం నిధులు కేటాయించాలి
### సంఘం మండల అధ్యక్షుడు శ్రావణ్ కుమార్

**యాచారం, జూన్ 11 ప్రభాతవార్త :** రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న కుమ్మ రుల సంక్షేమానికి బిఆర్ఎస్ ప్రభుత్వం ప్రత్యేక నిధులు కేటాయిం చాలని కుమ్మరి సంఘం మండల అధ్యక్షుడు కొండాపురం శ్రావణ్ కుమార్ డిమాండ్ చేశారు. ఆయన స్థానికంగా విలేకరులతో మా ట్లాడుతూ ఇతర కులాల అభివృద్ధికి ప్రభుత్వం అందిస్తున్న ప్రో త్సాహం లాగా కుమ్మరి వృత్తికి కూడా అందించాలని కోరారు. అభి వృద్ధి చెందుతున్న టెక్నాలజితో ప్రస్తుతం గ్రామాల్లో కుమ్మరి వృత్తి సరైన ప్రోత్సాహం లేక ఉపాధి కోల్పోతున్నారన్నారు. మట్టి పాత్ర లను తయారు చేయడంలో కుమ్మరి వారికి ఎంతో నైపుణ్యత ఉం టుందన్నారు. ప్రభుత్వాలు కుమ్మరి వృత్తిని అభివృద్ధి చేసేం దుకు ప్రత్యేక ప్రణాళికలు తయారు చేయాలన్నారు. ప్రత్యేకంగా వారి సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం కార్పోరేషన్ ఏర్పాటు చేసి నిధి ని కేటాయించాలని తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లో కుమ్మరి వృత్తి పట్ల కుంటుపడకుండా ప్రభుత వ్ం ప్రోత్సాహకాలు ఇచ్చి శాశ్వత నిధిని ఏర్పాటు చేయాలని శ్రావణ్‌కుమార్ తెలియజేశారు. కుమ్మరి వారిని ప్రభుత్వాలు చిన్నచూపు చూస్తే ఉద్యమం తప్పదని హెచ్చ రించారు.

## తెలుగు భాషోపాధ్యాయుడికి సన్మానం

**యాచారం, జూన్ 11 ప్రభాతవార్త :** తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా ఆదివారం రంగారెడ్డి జిల్లా కార్యాల యంలో నిర్వహించిన కవి సమ్మేళనంలో మండల పరిధిలోని మేడి పల్లి నక్కర్త ప్రభుత్వ ఉన్నత పాఠశాల తెలుగు భాషోపాధ్యా యుడు తెలుగుశ్రీ జోగు కృష్ణయ్యను జిల్లా విద్యాశాఖ అధికారి సుశీందర్‌రావు, ఆర్డీవో వెంకటాచారిలు, సీఈవో దిలీప్‌కుమార్ శాలువాతో సన్మానించారు. రూ.1116 నగదు ప్రోత్సాహకంతో పా టు ప్రశంసా పత్రాన్ని అందజేశారు.

## బిఆర్ఎస్‌లో మొదలైన అసంతృప్తి సెగ

**యాచారం, జూన్ 11 ప్రభాతవార్త :** ఎన్నికలు సమీపిస్తున్న తరు ణంలో బిఆర్ఎస్ పార్టీకి దూరంగా ఉన్న నాయకులు, కార్యకర్తలు నేడు అసంతృప్తి వ్యక్తం చేస్తూ పార్టీ వీడనున్నారు. యాచారం మండల కేంద్రానికి చెందిన నాయిని సుదర్శన్‌రెడ్డి కోఆపరేటివ్ చైర్మన్‌గా భాద్యతలు స్వీకరించి టిఆర్ఎస్ పార్టీలో చేరి అందరి మన్ననలను పొందారు. బిఆర్ఎస్ పార్టీ కార్యకలాపాలకు దూ రంగా ఉన్న ఆయన ఒక్కసారిగా ఆయన అనుచరగణాన్ని ముఖ్య కార్యకర్తల సమావేశం ఏర్పాటు చేశారు. బిఆర్ఎస్‌ను వీడుతు న్న ట్లు తన అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కుర్మిద్ద మాజీ ఎంపిటిసి యాదయ్య, బిఆర్ఎస్ సీనియర్ నాయకు లు కట్టకమ్ముల నారాయణరెడ్డి, అమృతసాగర్, సుధీర్‌రెడ్డి, రాఘ వరెడ్డి, భూపతిరెడ్డి, వెంకట్‌రెడ్డి పాల్గొన్నారు.

## వికలాంగుల పింఛన్ పెంపుపై హర్షణీయం

**యాచారం, జూన్ 11 ప్రభాతవార్త :** ముఖ్యమంత్రి కెసిఆర్ విక లాంగుల పింఛన్ మరో వెయ్యి రూపాయలు పెంచడం హర్షణీయ మని మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు కర్నాటి రమేష్‌గౌడ్ అన్నారు. తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దశాబ్ది ఉత్సవాలను పురస్క రించుకుని మంచిర్యాల సభలో ఈ నిర్ణయం తీసుకోవడం శుభపరి ణామన్నారు. పెంచిన రూ. 1000 పెన్షన్‌తో వికలాంగులకు రూ. 4016 రానున్నాయని, వచ్చే నెల నుండి పెన్షన్ అందించడం వికలాంగుల సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు.

## నేడు శామీర్‌పేట ఓఆర్ఆర్ రోటరీ-1

**శామీర్‌పేట, జూన్ 11, ప్రభాతవార్త** తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాలను పురస్కరించుకుని సోమవారం ఉదయం 6.30గంటలకు సైబరాబాద్ పోలీస్ కమిషనరేట్ పరిధిలోని మేడ్చల్ జోన్‌లోని పేట్‌బషీరాబాద్ ఎసిపి పరిధిలోని శామీర్‌పేట ఔటర్ రింగురోడ్డు (ఓఆర్ఆర్ రోటరీ-1) నుంచి 2కె రన్ కార్య క్రమాన్ని పోలీసులు నిర్వహిస్తున్నారు. శామీర్‌పేట పోలీస్‌స్టేషన్ పరిధిలో ఉన్న శామీర్‌పేట ఔటర్ రింగురోడ్డు నుంచి 2కె రన్ కార్యక్రమం జరుగనున్నట్లు శామీర్‌పేట పోలీస్ ఇన్స్‌పెక్టర్ నిరంజన్‌రెడ్డి పేర్కొన్నారు.

# పల్లె, తండాల్లో ఐక్యత సేవలను విస్తృత పరుస్తా

### ప్రజల అభ్యున్నతే.. ఆశయం
### విద్యా, వైద్యం, ఉపాధే ధ్యేయంగా
### ముందుకు సాగుతా..
### మాడ్గుల మండలంలో ఐక్యత
### ఫౌండేషన్ కార్యాలయం ప్రారంభం
### ఐక్యత ఫౌండేషన్ చైర్మన్,
### ఎన్ఆర్ఐ సుంకిరెడ్డి రాఘవేందర్‌రెడ్డి


ఫౌండేషన్ కార్యాలయాన్ని ప్రారంభిస్తున్న రాఘవేందర్‌రెడ్డి, తరలివేస్తున్న ప్రజలు

**మాడ్గుల, జూన్ 11, ప్రభాతవార్త:** తాను పుట్టి పెరిగిన ఊరు, తన నియోజకవర్గ ప్రజలకు సేవ చేయాలనే సంకల్పంతో ఐక్యత ఫౌండేషన్‌ను స్థాపించి ఎలాంటి లాభాపేక్ష లేకుండా నిస్వార్థంగా కోట్లాది రూ.లు వెచ్చిం చి విద్య, ఉద్యోగ, వైద్య అవకాశాలను కల్పిస్తూ పల్లె, తండాల అభివృద్ధికై నిధులు వెచ్చించి అభివృద్ధికి పా టు పడుతున్నాడు. అనతి కాలంలోనే నియోజకవర్గ ప్రజలకు ఐక్యత ఫౌండేషన్ చైర్మన్, ఎన్ఆర్ఐ సుం కిరెడ్డి రాఘవేందర్‌రెడ్డి దగ్గరయ్యారు. సమాజంలో ఆర్థిక, అసమానతలు తొలగి పోవాలంటే విద్యతో పా టు వైద్యం, ఉపాధి అవకాశాల్లో మెరుగైన ఫలితాలు సాధించడానికి అనేక కార్యక్రమాల ద్వారా ప్రజలను చైతన్య పరుస్తున్నారు. కల్వకుర్తి నియోజకవర్గ అభివృ ద్ధి కోసం రాత్రనక, పగలనక నిరంతరంగా ఫౌండేషన్ ద్వారా నిధులు కేటాయిస్తూ అభివృద్ధికి బాటలు వేస్తు న్నారు. ప్రవాసభారతీయులు సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి. అమెరికా పౌరసత్వాన్ని వదులుకొని తన నియో జకవర్గ అభివృద్ధికై కంకణం కట్టుకొని ముందుకు సాగు తున్నారు. ఐక్యత ఫౌండేషన్ ద్వారా విద్య, వైద్యం, ఉపాధి అవకాశాలపై అవగాహన కల్పిస్తూ... పోటీ పరీక్షలకు సన్నద్ధమవుతున్న నిరుద్యోగ యువకులకు అను భవజ్ఞులైన ప్రొఫెసర్లతో శిక్షణ తరగతులను అం దిస్తున్నారు. మాడ్గుల మండల కేంద్రంలో నూతనంగా ఐక్యత ఫౌండేషన్ కార్యాలయాన్ని ఆదివారం ఐక్యత ఫౌండేషన్ చైర్మన్, ఎన్ఆర్ఐ సుంకిరెడ్డి రాఘవేంద ర్‌రెడ్డి అట్టహాసంగా ప్రారంభించారు. ఐక్యత ఫౌండే షన్ చైర్మన్, ఎన్ఆర్ఐ సుంకిరెడ్డి రాఘవేందర్‌రెడ్డి భా రీ కాన్వాయితో రాగా మండల ప్రజలు అపూర్వ స్వా గతం పలికారు. అంబేద్కర్, పూలే విగ్రహాలకు, స్వర్గీ య కేంద్రమంత్రి సూదిని జైపాల్‌రెడ్డి, ఇందిరగాంధీ విగ్రహాల వద్ద చేరుకొని గజమాల వేసి నివాళులర్పించా రు. ఈ సందర్భంగా రాఘవేందర్‌రెడ్డి మాట్లాడుతూ గత 10 సంవత్సరాల క్రితమే ఎన్నో సేవా కార్యక్రమా లు చేపట్టానని, 6 నెలల కాలంలో ఐక్యత ఫౌండేషన్ ను విస్తృత పరుస్తూ 150 గ్రామాల్లో పర్యటించి ఇచ్చి న హామీలను నేరవేరుస్తూ దేవాలయాలను అభివృద్ధి చేసినట్లు తెలిపారు. ఆమనగల్లు, కల్వకుర్తి ప్రభుత్వా సుపత్రుల వద్ద 9 అంబులెన్స్‌ల ద్వారా 1500 మంది వైద్య చికిత్సలకు ఆసుపత్రులకు తరలించడం, ఎంతో మందికి ఆర్థిక సహాయ సహకారాలు అందిస్తూ అందరి గుండెల్లో స్థానం సంపాదించడం ఎంతో సంతోషంగా ఉందని, కల్వకుర్తి నియోజకవర్గంలోని ప్రతి గడపకు చేరుకుంటానని, వచ్చే 20 సంవత్సరాలతో మీతోనే కలిసి ఉంటానన్నారు. ప్రజలు చూపిస్తున్న ఆదరణా భిమానాలను ఎప్పటికి మరిచిపోనని ఆయన పేర్కొన్నా రు. అనంతరం మహిళలను ఆర్థికంగా బలోపేతం చేసేందుకు కుట్టు మిషన్ శిక్షణ శిబిరాన్ని ఫౌండేషన్ చైర్మన్ ప్రారంభించారు.

**ఐక్యత ఫౌండేషన్ ఇన్‌చార్జిల అలసత్వం**

ఐక్యత ఫౌండేషన్ ద్వారా విద్య, వైద్యం, ఉపాధే లక్ష్యంగా పనిచేస్తూ ప్రజలకు మెరుగైన వసతులు, సదుపాయాలు కల్పించాలని ఫౌండేషన్ చైర్మన్ అహ ర్నిశలు కృషి చేస్తుంటే... మాడ్గుల మండలంలో మా త్రం ఇన్‌చార్జిలు ఆ దిశగా పనిచేయడానికి అసక్తి కనబ ర్చడం లేదు. కార్యక్రమంలో ఫౌండేషన్ ఎగ్జిక్యూటివ్ మెంబర్ వరప్రసాద్‌రెడ్డి, సురేష్‌నాయక్, సూదిని జైపా ల్‌రెడ్డి, చంద్రశేఖర్, రమేష్‌నాయక్, ఆయా గ్రామాల ప్రజలు, ఫౌండేషన్ సభ్యులు తదితరులు ఉన్నారు.

# రైల్వే, జీహెచ్ఎంసీ అధికారుల సమన్వయంతో సమస్యల పరిష్కారానికి కృషి

### కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి

బేగంపేట జూన్ 11,ప్రభాతవార్త : రైల్వే ట్రాక్,రైల్వే బ్రిడ్జిల కింద ఉన్న సమస్యలకు సంబంధించి పనులను వేగవంతం చేసామని కేంద్ర మంత్రి జి.కిషన్ రెడ్డి అన్నారు.సికింద్రాబాద్ పార్ల మెంట్ నియోజకవర్గం పరిధి లో రైల్వే సంభంధిత సమస్యలు ఉన్న ప్రాంతాలను ఆదివారం ఆయన పరిశీలించారు.కేంద్ర మంత్రి వెంట కార్పోరేటర్లు చీరె సుచిత్రా శ్రీకాంత్,కొంతం దీపిక నరేష్ లు పర్యటించి సమస్యలను అడిగి తెల్సు కున్నారు.రాంగోపాల్‌పేట డివిజన్ పరిధిలో ఉన్న సమస్యలపై రైల్వే జీహెచ్ఎంసీ అధికారుల సమన్వయంతో వాటి పరిష్కారానికి కృషి చేయాలని తెలిపారు.స్థానికంగా ఉండే ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొం టున్నారని, వారికి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవాలని, అధికారులకు దిశా నిర్ధేశం చేసారు.హైదరాబాద్ నగరం విశ్వనగరంగా విస్తరిస్తున్న నేపథ్యంలో ప్రతి ఒక్కరూ బాధ్యతగా మెలగాలని పరిస రాలు పరిశుభ్రంగా ఉండేలా చూసుకోవాలని ప్రజలకు పిలుపు నిచ్చారు.ప్రధాని మోదీ ప్రారంభించిన స్వచ్ఛ అభియాన్ ను ప్రతి ఒక్కరూ విధిగా పాటించాలని,మన నగరాన్ని అందమైన నగరంగా ఉంచుకోవాలని ప్రజలకు సూచించారు.ప్రభుత్వం కూడా కొన్ని కఠిన మైన చట్టాలు తీసుకు రావాలని కోరారు.ప్రభుత్వం కొత్త లే అవుట్‌లు చేసేటపుడు పిల్లలకు ఆట స్థలాలు తప్పని సరి ఉండేలా ఆదేశాలు



హైదర్ బస్తీలో ప్రహరీ నిర్మించాల్సిన స్థలాన్ని పరిశీలిస్తున్న కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి

ఇవ్వాలని కోరారు.జంట నగరం కాంక్రీట్ జంగిల్‌గా మారిపోయిన వేళా పచ్చదనం పరిశుభ్రత బాధ్యత ప్రభుత్వాలదే అని వదిలేయకుండా సామాజిక బాధ్యతతో ప్రజలు వ్యవహరించాలని కోరారు.ఈ కార్యక్రమంలో రైల్వే అధికారులు జీహెచ్ఎంసీ అధికారులు స్థానిక బీజేపీ నాయకులు ఆకుల ప్రతాప్,హైదర్ బస్తీ అసోసియేషన్ నాయకులు మోహన్,సిద్దంశెట్టి శ్రీనివాస్,సంతోష్, యామ్‌సాని, శ్రీనివాస్, ఆక్షంతల,ఓమ్ ప్రకాష్,సంజయ్,సుభాష్ తదితరులు పాల్గొన్నారు.

# దేశంలోనే అత్యధిక పెన్షన్ అందిస్తు.. మనసున్న ముఖ్యమంత్రి కేసీఆర్: మంత్రి తలసాని



జలవిహార్ లో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతున్న మంత్రి తలసాని

బేగంపేట జూన్ 11,ప్రభాతవార్త : దేశంలోనే అత్యధిక పెన్షన్ అందిస్తున్న మనసున్న ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖరరావు అని రాష్ట్రపశుసంవర్ధక,మత్స్య, పాడిపరిశ్రమల అభివృద్ధి, సినిమాటో గ్రఫీ శాఖల మంత్రి తలసాని శ్రీనివాస్‌యాదవ్ అన్నారు.ఆదివారం జలవిహార్ లో ఏర్పాటు చేసిన కార్యక్రమం లో మంత్రి తలసాని శ్రీనివాస్‌యాదవ్ మాట్లాడుతూ దివ్యాంగులకు మరో వెయ్యి రూపాయల పెన్షన్ ను పెంచుతున్నట్లు ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రకటించిన నేపధ్యంలో ముఖ్యమంత్రి కే సీ ఆర్ చిత్రపటానికి దివ్యాంగులు పాలాభిషేకం నిర్వహించి కృతజ్ఞతలు తెలియజేసారు.వివిధ ప్రాంతాలకు చెందిన సుమారు 4వేల మంది దివ్యాంగులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. కార్యక్రమం అనంతరం సికింద్రాబాద్ పార్లమెంట్ నియోజకవర్గం బీఆర్ఎస్ ఇంచార్జి తలసాని సాయికిరణ్ యాదవ్ దివ్యాంగులతో కల్సి భోజనం చేసారు.ఈ సందర్భంగా మంత్రి శ్రీనివాస్ యాదవ్ మాట్లాడుతూ ఉమ్మడి రాష్ట్రంలో రూ 500లు ఉన్న పెన్షన్ ను తెలంగాణా రాష్ట్రం వచ్చిన తరువాత రూ 1500లుకు పెంచిన ఘనత ముఖ్యమంత్రి కేసీఆర్ కే దక్కుతుందన్నారు.ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యేలు కాలేరు వెంకటేష్ ,దానం నాగేందర్,ముఠా గోపాల్, కార్పొరేషన్ ఛైర్మన్లు వాసుదేవరెడ్డి,గజ్జెల నాగేష్,బీఆర్ఎస్ సికింద్రాబాద్ పార్లమెంట్ నియోజకవర్గ ఇంచార్జి తలసాని సాయికిరణ్ యాదవ్,నగర గ్రంధాలయ సంస్థ ఛైర్మన్ ప్రసన్న,బీసీ కమీషన్ సభ్యులు కిషోర్ గౌడ్,దివ్యాంగుల సంఘం ప్రతినిధులు యాదగిరి,భాస్కర్,దివ్యాంగుల ఇండియన్ క్రికెట్ కెప్టెన్ మహేష్, కార్పోరేటర్ సామల హేమ,బీఆర్ఎస్ నాయకులు లాస్య నందిత,మహేష్ నాయక్,చెక్కల కాంచన మాల ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

# పార్కుల అభివృద్ధితో ఆహ్లాదకరమైన వాతావరణం: మంత్రి సబిత

ఎల్.బి.నగర్, జూన్ 11 ప్రభాతవార్త : నగరంలో ఆహ్లాదకరమైన వాతావరణాన్ని ఏర్పాటు చేసేందుకు పార్కులను పెద్దఎత్తున అభివృద్ధి చేస్తున్నామని రాష్ట్ర విద్యాశాఖ మంత్రి సబితాఇంద్రారెడ్డి పేర్కొన్నారు. సరూర్‌నగర్ డివిజన్ లక్ష్మినగర్‌కాలనీలో లక్ష్మీనగర్ కాలనీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు వాయ్‌కుమార్‌యాదవ్, ప్రధానకార్యదర్శి మందుల శ్రీధర్‌రాజ్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో రూ.32లక్షలతో నిర్మించే పార్కు నిర్మాణ పనులకు ఆదివారం మంత్రి సబిత శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ముఖ్యమంత్రి కేసీఆర్ నేతృత్వంలో పట్టణాభివృద్ధి శాఖమంత్రి కేటీఆర్ ఆలోచనలతో గ్రేటర్ హైదరాబాద్ ప్రపంచ స్థాయి నగరంగా మారుతుందని అన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడక ముందు ఈ ప్రాంతం ఎట్లుండెనో ఇపుడు ఎట్లా మారిందో చూడాలన్నారు. ఎల్‌బినగర్ చౌరస్తాలో నూతనంగా నిర్మించిన ఫ్లైఓవర్లు, అండర్‌పాస్‌లతో రూపురేఖలే మారిపోయాయ న్నారు. నూతనంగా నిర్మిస్తున్న మల్టీసూపర్ స్పెషాలిటీ ఆస్పత్రితో ఈ ప్రాంత ప్రజలకు ఎంతో మేలు జరుగుతుందని అన్నారు. కాంక్రీట్ జంగి ల్‌గా మారుతున్న నగరంలో పార్కులతో ఆహ్లాదకరమైన వాతావరణం లభిస్తుందన్నారు. స్వచ్ఛమైన గాలి, కాలుష్య రహితంగా తీర్చిదిద్దాలని ప్రభుత్వం కృషి చేస్తుందని, విరివిగా మొక్కలు నాటాలని మంత్రి విజ్ఞప్తి చేశారు. తెలంగాణ పదేళ్ల పండుగలో ప్రతిఒక్కరూ పాల్గొని విజయ వంతం చేయాలని కోరారు. ఈ సందర్భంగా భారీ ర్యాలీతో మంత్రి సబితాఇంద్రారెడ్డికి స్వాగతం పలికారు. నియోజకవర్గ అభివృద్ధికి అహర్నిశలు శ్రమిస్తున్న మంత్రి సబితా జిందాబాద్ అంటూ యువత పెద్దఎత్తున నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ దయనం ద్‌గుప్తా, మాజీ కార్పొరేటర్ అనితదయాకర్‌రెడ్డి, కాలనీ కోశాధికారి నిరంజన్‌రెడ్డి, మహేష్‌యాదవ్, వెంకటగాంధీ, బిఆర్ఎస్ నాయకులు మురుకుంట్ల అరవింద్‌శర్మ, పెండ్యాల నాగేష్, సాజిద్ పాల్గొన్నారు.



పార్కు అభివృద్ధికి శంకుస్థాపన చేస్తున్న మంత్రి సబితాఇంద్రారెడ్డి

**అభివృద్ధి, సంక్షేమంలో దేశానికే దిక్సూచి తెలంగాణ: మంత్రి సబితా ఇంద్రారెడ్డి**

**సరూర్‌నగర్..** ప్రత్యేక రాష్ట్రంగా ఆవిర్బవించిన తెలంగాణ గడచిన పదేళ్ళ లో అభివృద్ధి, సంక్షేమంలో దేశానికే దిక్సూచిగా నిలిచిందని రాష్ట్ర విద్యాశాఖ మంత్రి పట్లోళ్ళ సబితా ఇంద్రారెడ్డి అన్నారు. మహేశ్వరం నియోజకవర్గం బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని వివిధ డివిజన్లలో రూ.15 కోట్లతో చేపట్టిన పలు అభివృద్ధి పనులకు మంత్రి శ్రీకారం చుట్టారు. ఇందులో భాగంగా ఆమె వివిధ కాలనీల్లో వాటర్ పైప్‌లైన్లు, సిసి, బిటి రోడ్లు, వరద నీటి పైప్‌లైన్లు, రోడ్ల మరమ్మత్తులు, చెరువుల సుందరీకరణ తదితర అభివృద్ధి పనులకు మేయర్ చిగిరింత పారిజాత నర్సింహారెడ్డి, స్థానిక కార్పొరేటర్లతో కలిసి శంకుస్థాపనలు చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ పదేళ్ళ కాలంలో ఎంతో ప్రగతి సాధించిన తెలంగాణ దేశానికి ఆదర్శం అయ్యిందని తెలిపారు. అయితే మహేశ్వరం నియోజకవర్గ అభివృద్ధికి పెద్ద ఎత్తున నిధులు మంజూరు చేసిన సిఎం కెసిఆర్‌కు సబితారెడ్డి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. శంకుస్థాపనలు చేసిన పనులను త్వరితగతిన పూర్తి చేయిస్తామని ఆమె స్పష్టం చేశారు. మహేశ్వరం నియోజకవర్గాన్ని ఒక విజన్‌తో అభివృద్ధి చేస్తున్నామని మంత్రి వెల్లడించారు. ఈ కార్యక్రమంలో శంకుస్థాపనలు జరిగిన డివిజన్లకు సంబంధించిన కార్పొరేటర్లు, నాయకులు, కాలనీ సంక్షేమ సంఘాల ప్రతినిధులు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

# లింగాయత్‌లకు కూడా ఒక లక్ష రూపాయలు ఆర్థిక సహాయం అందించాలి



సంఘం నేతలతో మాట్లాడుతున్న రాష్ట్ర మంత్రి వి.శ్రీనివాస్‌గౌడ్. చిత్రంలో వెన్న ఈశ్వరప్ప

సైఫాబాద్, జూన్ 11 ప్రభాతవార్త: బిసి జాబితాలోని కుల వృత్తులు, చేతి వృత్తుల వారికి రాష్ట్ర ప్రభుత్వం ఒక లక్ష రూపాయలు ఆర్థిక సహాయం అందిస్తున్న నేపథ్యంలో కుల వృత్తులు లేని లింగాయత్‌లకు కూడా ఈ పథకాన్ని వర్తింపజేయాలని రాష్ట్ర వీరశైవ లింగాయత్ లింగ బలిజ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు వెన్న ఈశ్వరప్ప ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు ఆదివారం ఈశ్వరప్ప నేతృత్వంలో సంఘం కేంద్ర కమిటి సభ్యులు డా.కె.శివప్ప, గౌరవ అధ్యక్షుడు పటోళ్ళ సంగమేశ్వర్, ప్రధాన కార్యదర్శి శెట్టి శివకుమార్, గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షుడు శివశరణ్, యువజన సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కల్లెపల్లి రాచప్ప, ప్రధాన కార్యదర్శి పి.భరత్‌కుమార్, అవిటి మధుసూదన్, గుండె రవికాంత్, కె.మల్లికార్జున్, శెట్టి శివకుమార్ తదితరులు రాష్ట్ర ఎక్సైజ్ శాఖ మంత్రి వి.శ్రీనివాస్‌గౌడ్‌కు వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా వెన్న ఈశ్వరప్ప మాట్లాడుతూ లిగాయత్‌లలో కూడా 90 శాతం మంది ఆర్థిక, సామాజిక, రాజకీయ, విద్యా, ఉద్యోగ రంగాలలో ఎంతో వెనుకబడి ఉన్నారని విచారం వ్యక్తం చేశారు. రైతు బంధు, దళిత బంధు పథకా లకు లేని నియమ నిబంధనలు బిసిలకు అందిస్తున్న లక్ష రూపాయల ఆర్థిక సహాయం పథకానికి ఎందుకని ప్రశ్నించారు. చేతి వృత్తులు, కుల వృత్తులు లేని ఆనేక కులాలు బిసిల్లో ఉన్నాయని ఇందులో లింగాయ త్‌లు ఒకటని చెప్పారు. ఈ నేపథ్యంలో లింగాయత్‌లకు ఒక లక్ష రూపాయలు ఆర్థిక సహాయం అందిచడంతోపాటు బిసి-డి జాబితాలో ఉన్న లింగాయత్‌లను ఓబిసి జాబితాలో చేర్చడానికి కేంద్ర ప్రభుత్వానికి సిఫార్సు చేయాలని, లింగాయత్‌లకు ప్రత్యేకంగా ఫైనాన్స్ డవలఫ్‌మెం ట్ కార్పొరేషన్‌ను ఏర్పాటు చేయాలని మంత్రిని కోరారు. తమ డిమాం డ్లపై మంత్రి స్పందిస్తూ ముఖ్యమంత్రి కెసిఆర్ దృష్టికి తీసుకువె ళ్ళి పరిష్కరించేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారని ఈశ్వరప్ప తెలిపారు.

# సంస్కృతిని, సంప్రదాయాలను కళలను ప్రోత్సహించేందుకు సంస్థలు ముందుకు రావాలి

### తెలంగాణ పోలీసు హౌజింగ్ కార్పొరేషన్ చైర్మన్ కొల్లేటి దామోదర్‌గుప్త

చిక్కడపల్లి, జూన్ 11 ప్రభాతవార్త: భారత్ ఆర్ట్స్ అకాడమి, ఏబీసీ ఫౌండేషన్ అధినేతలు కె.వి.రమణారావు, లలితారావు సంయుక్త ఆధ్వర్యంలో ఆదివారం సాయంత్రం చిక్కడపల్లి శ్రీ త్యాగరాయ గానసభలో 'తెలంగాణ ధూమ్‌ధామ్' కార్యక్రమం ఉగ్రూతలూగించింది. తెలంగాణ సంస్కృతిక, సంప్రదాయాలను ప్రతిబింభించే విధంగా కళాకారులు తమ కళాప్రదర్శనలు ఇచ్చి అందరి నుంచి ప్రశంసలు అందుకున్నారు. భారత్ వరల్డ్ రికార్డ్స్ అధ్యక్షుడు కె.వి.రమణరావు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న తెలంగాణ పోలీసు హౌజింగ్ కార్పొరేషన్ చైర్మన్ కొల్లేటి దామోదర్‌గుప్త అవార్డులనుప్రదానంచేసి ప్రసంగించారు. భారత్ ఆర్ట్స్ అకాడమి, ఏబీసీ ఫౌండేషన్‌లు ప్రత్యేకంగా తెలంగాణ రాష్ట్రఖ్యాతిని చాటే సాంప్రదాయ నృత్యమైన పేరిణీ తదితర నాట్య ప్రదర్శనలు నిర్వహించడం అభినందనీయమన్నారు. తెలంగాణ సంస్కృతిని, సంప్రదాయాలను తెలంగాణ కళలను ప్రోత్సహించేరకంగా వివిధ కార్యక్రమాలు చేస్తున్న నిర్వాహకులను అభినందించారు. సరస్వతి ఉపాదసకులు దైవజ్ఞశర్మ, తెలంగాణ భాషా సాంస్కృతిక శాఖ ఉప సంచాలకులు రఘునందనరావులు అకాడమి సేవలను కొనియాడారు. ప్రత్యేక ఆహా ్వనితులుగా పోలీసు ఉన్నతాధికారి రాందాస్ తేజావత్, టీవీ యాంకర్ బాలాజీ, ప్రముఖ నృత్యగురువు ఓలేటి రంగమణి, మేముసైతం యువసేన ఫౌండేషన్ అధ్యక్షురాలు చకిలం స్వప్న, శ్రీరంగాచార్య సంగీత అకాడమి అధినేత్రి, ప్రముఖ సంగీత విద్వాంసురాలు విష్ణుప్రియ, నృత్యగురువులు ఓలేటి రేఖ, విజయలక్ష్మి, అంజనాదేవ్, మౌనిక, అచ్యుతాంబ, ఆశ, సంగీత ఉపాధ్యాయులు లలిత, అంజన, హిమబిందు, పాశ్చత్య సంగీత కళాకారులు సంపత్, చింటు, ప్రవీణ్, అర్జున్ తదితరులు తమ శిష్యబృందంతో కలిసి నిర్వహించిన సాంస్కృతి కార్యక్రమాలు అందరిని అలరించాయి. తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల సందర్భంగా నిర్వహించిన ఈ కార్యక్రమాలలో వివిధ రకాల నృత్యాంశాలను కళాకారులు ప్రదర్శించారు.

## రాష్ట్ర ప్రభుత్వానికి వడ్డెర్లు రుణపడి ఉంటారు

**వడ్డెర ఆత్మగౌరవ భవన సముదాయ ట్రస్ట్ చైర్మన్ జె.సత్యనారాయణ రాజు**

చిక్కడపల్లి, జూన్ 11 ప్రభాతవార్త: రాష్ట్ర ప్రభుత్వం వడ్డెరులకు ఉప్పల్ భగాయత్‌లో ఒక ఎకరా స్థలం, రూ.కోటి మంజూరు చేయడంతో వడ్డెరులంతా సంతోషం వ్యక్తం చేస్తున్నారని వడ్డెర ఆత్మగౌరవ భవన సముదాయ ట్రస్ట్ చైర్మన్ జె.సత్యనారాయణ రాజు అన్నారు. వడ్డెర ఆత్మగౌరవ భవన సముదాయ ట్రస్ట్ ఆధ్వర్యంలో 119 అసెంబ్లీ నియోజకవర్గాల ముఖ్యకార్యకర్తల సమావేశం ఆదివారం బాగ్‌లింగంపల్లి సుందరయ్య విజ్ఞానకేంద్రంలో ట్రస్టీ సభ్యుడు డాక్టర్ ఓర్సు కృష్ణయ్య అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా సత్యనారాయణ రాజు మాట్లాడు తూ వడ్డెరులకు కేరాఫ్ అడ్రస్‌గా ఆత్మగౌరవ భవనం నిర్మిస్తామని అన్నా రు. ట్రస్ట్ చైర్మన్‌గా తనను నియమించినందుకు సిఎం కెసిఆర్, మంత్రులు కెటిఆర్, గంగుల కమలాకర్‌కు ధన్యవాదాలు తెలిపారు. నిరుపేద వడ్డెర విద్యార్థులకు వసతి కల్పించడంతో పాటు, ఫంక్షన్ హా ల్, దూర ప్రాంతాల నుంచి వచ్చిన వారికి విశ్రాంతి గదులు, గ్రంథాలయం వంటి వసతులు కల్పిస్తూ భవనం నిర్మిస్తామన్నారు. ట్రస్ట్ వైస్‌చైర్మన్ ఎత్తరి అంతయ్య మాట్లాడుతూ రాష్ట్రంలోని 119 నియో జకవర్గాలకు చెందిన ముఖ్య సమన్వయకర్తలు ఈ సమావేశానికి హా జరయ్యారని, వారికి నియామకపత్రాలను అందించడం జరిగిందన్నారు.



రైల్ నిలయం అంబేద్కర్ నగర్‌లో సిఎం కేసిఆర్ చిత్రపటానికి పాలాభిషేకం చేస్తున్న గజ్జెల నాగేశ్

## దివ్యాంగులకు 4 వేల 116 పెంచడం అభినందనీయం: గజ్జెల నాగేశ్

అడ్డగుట్ట, జూన్ 11 ప్రభాతవార్త: తెలంగాణలోని దివ్యాంగులకు 3 వేల 116 నుంచి 1000 రూపా యలు పెంచడం అభినందనీయమని బేవరేజెస్ కార్పొరేషన్ చైర్మన్‌గజ్జెల నాగేశ్ తెలిపారు. దివ్యాంగులకు ఆసరా పింఛన్లు 1000 రూపాయలు అదనంగా పెంచినందుకు సంతోషం వ్యక్తం ఆదివారం మోండా డివిజన్‌లోని రైల్ నిలయం అంబేద్కర్ నగర్‌లో లబ్ధి పొందుతున్న వికలాంగులతో కలిసి సిఎం కేసిఆర్ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా గజ్జెల నాగేశ్ మాట్లాడుతూ దివ్యాంగులపై ఉన్నప్రేమతో పెన్షన్ వెయ్యి రూపాయలు పెంచడంతో పాటు బీసీ కుల వృత్తులకు లక్ష రూపాయలు ఆర్థిక సహాయం చేసేందుకు చేపట్టిన పథకం దేశంలోనే ఆదర్శమన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయ కుడు బాబయ్య యాదవ్, రావుల సతీష్, జంగిలి రాజు, శ్రీనివాస్, నాగేశ్, బొట్టు శ్రీను, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

## మృతి చెందిన కాంట్రాక్ట్ లేబర్ కుటుంబానికి బిజెఆర్ అసోసియేషన్ ఆర్థిక సాయం



పేద కుటుంబానికి ఆర్థిక సాయం అందజేసిన అసోసియేషన్ సభ్యులు

సరూర్‌నగర్, జూన్ 10 ప్రభాతవార్త: కేంద్ర రక్షణ పరిశోధన సంస్థ డిఆర్‌డిఎల్‌లో కాంట్రాక్ట్ లేబర్‌గా పని చేస్తూ ఆకస్మిక మృతి చెందిన బాలాపూర్ నివాసి కొమ్ము అర్జున్ కుటుంబానికి బాబూ జగ్జీవన్ రామ్ యూత్ అసోసియేషన్ అండగా నిలిచి రూ.30 వేల ఆర్థిక సాయం అందజేసింది. నిరుపేద కుటుం బానికి చెందిన అర్జున్ హఠాత్తుగా మరణించడంతో పోషించే పెద్ద దిక్కును కోల్పోయి అల్లాడుతున్న మృతుని తల్లి భారతమ్మ, భార్య యాదమ్మ, నలుగురు పిల్లలను పరామర్శించిన అసోసియేషన్ సభ్యులు, గ్రామ నాయకులు కొప్పుల రాజు, తిమ్మని గిరీష్, నీరుడు శ్రీరాములు, అసోసియేషన్ అధ్యక్షుడు నర్సింగ్‌రావులతో పాటు నీరుడు నాగేశ్, కిన్నెర ప్రవీణ్, గురవని జంగయ్య, గడ్డం మహేందర్ తదితరులు ఆర్థిక సాయాన్ని అందజేశారు. పేద కుటుంబానికి ఆసరాగా నిలిచిన బిజెఆర్ యూత్ అసోసియేషన్‌ను గ్రామస్తులు అభినందించారు.

## నృత్య పారవశ్యంలో ముంచెత్తిన 'కళార్చన'

సైదాబాద్, జూన్ 11 ప్రభాతవార్త: భారతీయ నృత్యము మానసిక ప్రశాంతత కలుగుజేస్తుందని లక్ష్మినగర్ శ్రీ వేంకటేశ్వర దేవాలయ చైర్మన్ వైఎస్ఆర్ మూర్తి అన్నారు. గాయత్రి స్కూల్ ఆఫ్ డాన్స్ అండ్ మ్యూజిక్, శ్రీ వేంకటేశ్వర స్వామి దేవాలయ కమిటీ సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించిన 'కళార్చన' అందరిని ఆకట్టుకుంది. నాట్యవిశారద కాసరవల్లి క్షితిజ కూచిపూడి నృత్యం అందరి ప్రశంసలు అందుకుంది. జ్యోతి శేఖర్ నృత్య ప్రదర్శన గావించారు. ఈ కార్యక్రమంలో సంస్కార భారతి సాంస్కృతిక సంస్థ కార్యదర్శి శివాజీ, కామేశ్వరి, జ్యోతి, రమ్యరెడ్డి, సత్యప్రకాష్ యాదవ్, శేషగిరిరావు, వేదుల కనకదుర్గ, ఎన్.ప్రసాదరావు తదితరులు పాల్గొన్నారు.

## అన్ని మతాలను, కులాలను గౌరవిస్తున్న ఏకకై ముఖ్యమంత్రి కెసిఆర్



బిఆర్ఎస్ ఇన్‌చార్జ్ నందకిషోర్‌వ్యాస్‌ను శాలువ కప్పుతున్న దృశ్యం

గోషామహల్,జూన్ 11 ప్రభాతవార్త: తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తరువాత అన్ని మతాలను, కులాలను గౌరవి స్తున్న ఏకకై ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు అని గోషామహల్ నియోజక వర్గం బిఆర్ఎస్ ఇన్‌చార్జ్ నందకిషోర్‌వ్యాస్(బిలాల్) అన్నారు.జాంబాగ్ డివిజన్ పరిధిలోని భగవాన్‌దాస్ బాడాలోని నల్ల పోచమ్మ దేవాలయంలో నందకిషోర్‌వ్యాస్, ఎస్.ధన్‌రాజ్ మాదిగలు ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రానున్న ఆషాడ మాసం బోనాల ఉత్సవాలకు తెలంగాణ ప్రభుత్వం అందించే ఆర్థిక సహాయం కోసం ధరఖాస్తులు చేసుకో వాలని పిలుపు నిచ్చారు.బోనాల ఉత్సవాల ను ఘ నంగా నిర్వహిం చుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో జాంబాగ్ డివిజన్ బిఆర్ఎస్ అధ్యక్షులు ఎం. శ్రీనివాస్‌గౌడ్,జై.శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి ఒక్కరు ఓటరు నమోదు కార్యక్రమంలో భాగస్వాములు కావాలి

చిక్కడపల్లి, జూన్ 11 ప్రభాతవార్త: ప్రతి ఒక్కరు నూతనంగా ఓటరు నమోదు కార్యక్రమంలో పాల్గొని తమ పేర్లు నమోదు చేసుకోవాలని బిఆర్ఎస్ యువనేత ముఠాజైసింహ పిలుపునిచ్చారు. గాంధీనగర్ డివిజన్ బిఆర్ఎస్ అధ్యక్షుడు ఎం.రాకేశ్‌కుమార్ ఆధ్వర్యంలో స్థానిక ఆంధ్రాకేఫ్, జగదాంబ నర్సింగ్ హోం వద్ద మూడు రోజుల పాటు జరిగే ఓటరు నమోదు కార్యక్రమాన్ని ముఠాజైసింహ లాంఛనంగా ప్రారంభించి ప్రసంగించారు.

# నాచారం ఓల్డ్‌విలేజ్ భక్తసమాజం భవనం అభివృద్ధికి కృషి

### బిఎల్ఆర్ ట్రస్ట్ చైర్మన్ బండారిలక్ష్మారెడ్డి

నాచారం, జూన్ 11 ప్రభాతవార్త: నాచారం లోని ఓల్డ్‌విలేజ్ భక్తసమాజం భవనం అభివృద్ధికి కృషి చేస్తానని బిఎల్ఆర్ ట్రస్ట్ చైర్మన్ బండారిలక్ష్మారెడ్డి పేర్కొన్నారు. భక్తసమాజం మొదటి అంతస్తులో చేపడుతున్న ఎలక్ట్రికల్ ప నుల నిమిత్తం రూ. 1 లక్షను స్థానిక కార్పొరేటర్ శాంతి సాయిజన్ శేఖర్‌తో కలిసి బండారి లక్ష్మారెడ్డి సమాజం ప్రతినిధులకు అందజేశారు. ఈ సందర్భంగా బిఎల్ఆర్ మాట్లాడుతూ గతంలో తాను వాగ్దానం చేసిన విధంగానే వారికి చేయుత నివ్వడం జరిగిందన్నారు. నాచారం ప్రజా సమస్యల పరిష్కారం కోసం తాను కృషి చేస్తానని వారికి హామినిచ్చారు. ఈ కా సందర్భంగా బిఎల్ఆర్‌ను వారు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో సాయిబాబా, ప్రేమ్‌కుమార్ గౌడ్, జగన్నాధం, యాదగిరి, యాదయ్య, సత్తయ్య, యాదగిరి గౌడ్, శివరాజ్, సాయిజన్ శేఖర్, శ్రీనవాస్, సుదర్శన్, కొమురెల్లి మల్లన్న దేవస్థానం పాలకమండలటి సభ్యులు ఎర్రగొల్ల మల్లేష్, నాయకులు కట్టబుచ్చన్న గౌడ్, భూపాల్ రెడ్డి, రమణారెడ్డి, ఎర్రం శ్రీనివాస్ రెడ్డి, రామకృష్ణ, రామచందర్, శ్రీరాం సత్యనారాయణ, దాసరి కర్ణతో పాటు పలువురు పాల్గొన్నారు.



చెక్కును అందజేస్తున్న బండారి లక్ష్మారెడ్డి, చిత్రంలో కార్పొరేటర్ శాంతి సాయిజన్ శేఖర్

## 22 నుంచి సీనియర్ బ్యాడ్మింటన్ ఛాంపియన్‌షిప్ పోటీలు

మలక్‌పేట, జూన్ 11 ప్రభాతవార్త : రంగారెడ్డి జిల్లా బ్యాడ్మింటన్ అసోసియేషన్ ఆధ్వర్యంలో బ్యాడ్మింటన్ అసోసియేషన్ ఆఫ్ తెలంగాణ స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ తెలంగాణ స్టేట్ సహకారంతో 9వ మోనెక్స్ సన్రైజ్ తెలంగాణ రాష్ట్ర స్థాయి సీనియర్ బ్యాడ్మింటన్ ఛాంపియన్షిప్ 2023 పోటీలను ఈనెల 22వ తేదీ నుంచి 24వ తేదీ వరకు రంగారెడ్డి జిల్లా నందిగామ మండలం కన్వ గ్రామంలోని శాంతివనంలో నిర్వహిస్తున్నట్లు రంగారెడ్డి జిల్లా బ్యాడ్మింటన్ అసోసియేషన్ అధ్యక్షుడు పుల్లల గోపీచంద్, ప్రధాన కార్యదర్శి కారెడ్ల శ్రీనివాసరావు తెలిపారు. మలక్‌పేటలో జరిగిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ పురుషులు, మహిళల విభాగాల్లో సింగిల్స్, డబుల్స్, మిక్స్‌డబుల్స్ పోటీలు నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ పోటీల్లో పాల్గొనే క్రీడాకారులు ఈనెల 19వ తేదీలోపు పేర్లను నమోదు చేయించుకోవాలన్నారు. ఈ పోటీలు జాతీయస్థాయి మహిళల, పురుషుల బ్యాడ్మింటన్ ఛాంపియన్ షిప్ పోటీలకు ఎంపిక పోటీలను వివరించారు. ఆసక్తిగల క్రీడాకారులు తమ పేర్లను నమోదు చేసుకోవాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో టోర్నమెంట్ కమిటీ ఉపాధ్యక్షుడు కే.లక్ష్మణ్, ఆర్గనైజింగ్ కన్వీనర్ పి.ఆనంద్‌బాబు, కార్యదర్శి యువిఎన్. బాబు, కోఆర్డినేషన్ కమిటీ కన్వీనర్ టి.రవికుమార్, కార్యదర్శి బి.సాయిరెడ్డి పాల్గొన్నారు.



వివరాలు వెల్లడిస్తున్న పుల్లెల గోపీచంద్, కారెడ్ల శ్రీనివాసరావు

## ఎంపి, ఎమ్మెల్సీల ఆచూకీ తెలుపాలి : బిజెవైఎం వినతి

సరూర్‌నగర్, జూన్ 11 ప్రభాతవార్త: మహేశ్వరం నియోజకవర్గంలో జరుగుతున్న తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దశాబ్ది ఉత్సవాల్లో అసలు జాడే లేని స్థానిక చేవెళ్ళ పార్లమెంట్ సభ్యుడు డాక్టర్ గడ్డం రంజిత్‌రెడ్డి, ఎమ్మెల్సీ సురభి వాణిదేవి ఆచూకీ తెలపాలని కోరుతూ బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ బిజెవైఎం అధ్యక్షుడు రాళ్ళగూడెం రామకృష్ణారెడ్డి మీర్‌పేట్ పోలీస్ స్టేషన్‌లో వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ ఆధ్వర్యంలో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న దశాబ్ధి ఉత్సవాల్లో వారు కనిపించకపోవడం అయోమయంగా ఉందని తెలిపారు. నియోజకవర్గంలో ఏర్పాటు చేసిన అధికారిక ఫ్లెక్సీల్లో సైతం వారి ఫోటోలను అధికారులు ఏర్పాటు చేయకపోవడం బట్టి వారిని అసలు గుర్తించడం లేదని తెలుస్తోందని ఆయన పేర్కొన్నారు. దశాబ్ధి ఉత్సవాల నేపథ్యంలో వారి జాడను తెలియజేయాల్సిందిగా ఆయన వినతి పత్రంలో పోలీసులను కోరారు.

## మహేశ్వరం నియోజకవర్గంలో కేంద్ర పథకాలపై ప్రచారం



కేంద్ర పథకాలను వివరిస్తున్న అందెల శ్రీరాములు యాదవ్

సరూర్‌నగర్, జూన్ 11 ప్రభాతవార్త: ప్రధాని నరేంద్ర మోడి నాయకత్వంలో కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ప్రజా సంక్షేమ పథకాలను మహేశ్వరం నియోజకవర్గంలో ఇంటింటికి ప్రచారం చేస్తున్నామని నియోజకవర్గ బిజెపి ఇంఛార్జి అందెల శ్రీరాములు యాదవ్ స్పష్టం చేశారు. బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్‌లోని నాదర్‌గుల్ కాలనీల్లో ఆయన జన సంపర్క్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా ఆదివారం పర్య టించారు. ఈ సందర్భంగా కాలనీ సంఘాలు, ప్రజలతో సమావేశమైన ఆయన కేంద్ర పథకాలను వివరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కాలనీల్లో నెలకొన్న సమస్యలను పరిష్క రింపజేయడానికి కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్పొరేషన్ బిజెపి అధ్యక్షుడు చెరుకుపల్లి వెంకట్‌రెడ్డి, కార్పొరేషన్ బిజెపి ఫ్లోర్ లీడర్ తోట శ్రీధర్‌రెడ్డి, కార్పొరేటర్ గూడెపు ఇంద్రసేన, నాయకులు నిమ్మల శ్రీకాంత్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## చంపాపేటలో ముఖ్యమంత్రి కెసిఆర్ చిత్ర పటానికి పాలాభిషేకం

సైదాబాద్, జూన్ 11 ప్రభాతవార్త: దివ్యాంగుల పెన్షన్‌ను మరో వెయ్యి రూపాయలు పెంచడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ చంపాపేట రెడ్డి కాలనీలోని దివ్యాంగుల వసతి గృహంలో ముఖ్యమంత్రి కెసిఆర్ చిత్ర పటానికి బిఆర్ఎస్ నాయకులు నల్ల రఘుమారెడ్డి, ఒరుగంటి వెంకటేష లు దివ్యాంగులతో కలసి పాలాభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా రఘుమారెడ్డి మాట్లాడుతూ తెలంగాణా రాష్ట్రం ఏర్పడినప్పుడు రూ.500 ఉన్న దివ్యాంగుల పెన్షన్‌ను పెంచుకుంటూ వస్తూ ఇప్పుడు రూ.4,116 చేయడం జరిగిందన్నారు. ఉమ్మడి రాష్ట్రంలో దివ్యాంగులకు సబ్సీడిపై పరికరాలు ఇవ్వగా తెలంగాణా ప్రభుత్వం ఉచితంగా అందిస్తుందన్నారు. దివ్యాంగుల ఆత్మగౌరవాన్ని మరింత పెంచడానికి ప్రభుత్వం అనేక కార్యక్రమాలు చేపడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో డివిజన్ బిఆర్ఎస్ అధ్యక్షుడు ముడుపు రాజిరెడ్డి, నాయకులు కొత్తపేట ప్రభాకర్, కిరణ్‌కుమార్, గోపాల్ ముదిరాజ్, శివగౌడ్, గౌని అనసూయ, చందు, భాను ప్రకాష్‌రెడ్డి, మల్లేష్‌గౌడ్, నిషికాంత్‌రెడ్డి, గౌతంరెడ్డి, రజని, రమాదేవి తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ ఎక్సలెన్సీ అవార్డుల ప్రదానం

నాంపల్లి, జూన్ 11 ప్రభాతవార్త : నేటి సమాజంలో ప్రతీఒక్కరికి విద్య ఎంతో అవసరమని, విద్యలేనిది ఎదుగుదల ఉండదని, అయితే విద్యతోపాటు తమకు నచ్చిన, ఆసక్తి ఉన్న ఏదో ఒక కళనైనా తప్పక అభ్యసించి రాణిస్తే జీవితం అత్యున్నత శిఖరాలను అందుకోగలుగుతారని విశ్రాంత జడ్జి మధుసూదన్ విద్యార్థులకు సూచించారు. తల్లిదండ్రులు ఈ విషయంలో తగుశ్రద్ధ తీసుకోవాలని, కళా గురువులు కూడా తమవంతు బాధ్యతగా పిల్లలను ఉత్తమ కళాకారులు తీర్చిదిద్ది వారి అభున్నతిలో భాగస్వాములు కావాలని ఆకాంక్షించారు. ప్రముఖ సాంస్కృతిక సేవాసంస్థ విజయ మాధవి ఆధ్వర్యంలో పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యా లయంలోని డా. నందమూరి తారక రామారావు కళామందిరంలో తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం, తెలంగాణ దశాబ్ది ఉత్సవాలను పురస్కరించుకొని ఈ సంవత్సరం 10వ తరగతి పరీ క్షల్లో ఉత్తమ ర్యాంకులు సాధించిన పలువురు విద్యార్థులకు ప్రతిభా పురస్కారాలు; నాట్యగురువులకు తెలంగాణ ఎక్సలెన్సీ అవార్డులను ప్రదానం చేశారు. సంస్థ వ్యవస్థాపక అధ్యక్షురాలు విజయమాధవి కిశోర్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన విశ్రాంత జడ్జి బూర్గుల మధుసూదన్, విశిష్ట అతిథులు డా. టి.సందీప్‌కుమార్, వై.అమృత, అనుప్రసాద్, మేజర్ డి.జయసుధ, కె.పద్మా వతి తదితరులతో కలిసి జ్యోతిప్రకాసనంచేసి ముందుగా 10వ తరగతి ఉత్తమ ర్యాంకులు సాధించిన విద్యార్థులను సన్మానించి ప్రతిభా పురస్కారాలు; పలువురు ప్రముఖ శాస్త్రీయ నృత్యగురువులను సత్కరించి తెలంగాణ ఎక్సలెన్సీ అవార్డులను ప్రదానంచేసి ఎంతగానో అభినందించారు.




తెలంగాణ ఎక్సలెన్సీ అవార్డు గ్రహీతలైన గురువులతో విజయమాధవి, జయసుధ, అమృత తదితర అతిథులు

## మోర్చాలు పటిష్టం కావాలి

తార్నాక, జూన్ 11 ప్రభాతవార్త: పార్టీ బలోపేతం కోసం అన్ని మోర్చాలు ప్రముఖ పాత్ర పోషించాలని కేంద్రమంత్రి కిషన్ రెడ్డి పేర్కొన్నారు. తార్నాకలోని పింక్ పెరల్స్ హాల్లో బిజెపి ఒబీసీ ప్రధాన కార్యదర్శి సుక్క గణేష్ ముదిరాజ్ ఆధ్వర్యంలో సికింద్రాబాద్ నియోజక వర్గం బిజేపి సంయుక్త మోర్చాల సమ్మేళనం కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన మంత్రి కిషన్ రెడ్డి మాట్లాడుతూ వచ్చే ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా అందరు పనిచేయాలని సూచించారు. బిజేపీ తొమ్మి దేళ్ల పాలనలో ఎక్కడ అవినీతి లేదని బీఆర్ఎస్ పాలనలో అవినీతి పాలన కొనసాగుతుందన్నారు. కేంద్రం 90 కోట్ల మందికి ఉచితంగా బియ్యాన్ని అందించిందన్నారు. తాను యువమోర్చలో పనిచేసి కేంద్రమంత్రి స్థాయికి ఎదిగానని చెప్పారు. ప్రధాని నరేంద్రమోది చేసిన అభివృద్ధి పనులను ప్రజలకు చెప్పాలని సూచించారు. నాయకులు,కార్యకర్తలు ప్రజా సమస్యల పరిష్కారం కోసం కృషి చేయాలన్నారు.